RNI TEL TEL 2024/89323.

# జన సంఘర్షణ

మా లక్ష్యం సామాన్యుని పక్షం

తెలుగు దినపత్రిక

| నిజామాబాద్ | సంపుటి : 03 | సంచిక : 78 | ఏప్రిల్ 07 మంగళవారం 2026 | ఎడిటర్ : రాచమల్లు మాధవి | పేజీలు 08 | వెల : రూ. 6.00 |
|---|---|---|---|---|---|---|
| Nizamabad | Vol: 03 | Vol: 78 | April 07 Tuesday 2026 | Editor : rachamallu madhavi | Pages 08 | Cost: Rs 6.00 |


హామీల అమలుపై గ్రామాలకు వెళ్తే తెలుస్తుంది.. మాజీ మంత్రి విమర్శ 2

## ఇచ్చిన హామీలు అమలు చేశాం

### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



**నిర్మల్ జనసంఘర్షణ**
తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకు కట్టుబడి ఉందని, మాట తప్పని నైజం తమదని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. తాను చేపట్టిన 'పీపుల్స్ మార్చ్' పాదయాత్రకు మూడేళ్లు పూర్తయిన సందర్భంగా ఆదిలాబాద్ జిల్లా పిప్రిలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. రాజకీయ నేతలు అధికారంలోకి రావడానికి ఎన్నో వాగ్దానాలు చేస్తారని, కానీ గెలిచాక వాటిని మర్చిపోతారని, తాము మాత్రం ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను కార్యరూపంలోకి తెస్తున్నామని ధీమా వ్యక్తం చేశారు. పాదయాత్రలో ప్రజల కష్టాలను స్వయంగా చూశామని, అందుకే అధికారంలోకి రాగానే హామీల అమలు కోసం వెంటనే జీవోలు జారీ చేశామని భట్టి వివరించారు. రైతు సంక్షేమం కోసం ఒకే విడతలో రూ.22,500 కోట్ల రుణమాఫీ

# ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం

- గోదావరి నీళ్లతో పారిస్తా..
- సీఎం రేవంత్ రెడ్డి



**ఆదిలాబాద్ జనసంఘర్షణ**
ఆదిలాబాద్ జిల్లా సమగ్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం జిల్లాలోని పిప్రిలో రూ.695 కోట్ల విలువైన పలు అభివృద్ధి పనులకు ఆయన భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన 'ప్రగతి పాలన' బహిరంగ సభలో సీఎం మాట్లాడుతూ.. గత పాలకులు తుమ్మిడిహట్టి ప్రాజెక్టును నిర్లక్ష్యం చేసి జిల్లాకు తీవ్ర అన్యాయం చేశారని విమర్శించారు. తాము అధికారంలోకి రాగానే ఈ ప్రాజెక్టును పూర్తి చేసి ఆదిలాబాద్ పొలాలకు గోదావరి నీళ్లు అందిస్తామని, జిల్లాను సస్యశ్యామలం చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే బాసర నుండి భద్రాచలం వరకు గోదావరి తీరంలో ఉన్న పుణ్యక్షేత్రాలను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లా అభివృద్ధి కోసం విమానాశ్రయం ఏర్పాటుతో పాటు, త్వరలోనే ప్రత్యేక యూనివర్సిటీని మంజూరు చేస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు. రాజకీయాలకు

➢ మిగతా 2వ పేజిలో..

## ముఖాముఖి చర్చకు సిద్ధమా

### సీఎం రేవంత్‌కు కేరళ సీఎం సవాల్



**తిరువనంతపురం జనసంఘర్షణ**
తెలంగాణ అభివృద్ధిపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన విమర్శలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. సోమవారం హైదరాబాద్‌లో మాట్లాడిన రేవంత్ రెడ్డి, కేరళ సీఎంకు బహిరంగ సవాల్ విసిరారు. తెలంగాణ సాధిస్తున్న ప్రగతిపై ఏప్రిల్ 7వ తేదీన కేరళ రాజధాని తిరువనంతపురంలో ముఖాముఖి చర్చకు తాను సిద్ధమని ప్రకటించారు. విజయన్ పాత గణాంకాలను పట్టుకుని

➢ మిగతా 2వ పేజిలో..

## ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం జమిలి ఎన్నికలు అమలుపై చర్యలు

### కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి కీలక ప్రసంగం చేశారు. బీజేపీ ప్రధాన ఎజెండాలైన ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం-ఒకే ఎన్నికలు (జమిలి ఎన్నికలు) అమలు చేసే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ అంశాలపై ప్రస్తుతం దేశవ్యాప్తంగా లోతైన చర్చలు జరుగుతున్నాయని, సానుకూల పురోగతి కనిపిస్తోందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. పార్టీ 47వ వార్షికోత్సవం సందర్భంగా వర్చువల్ విధానంలో మాట్లాడిన ప్రధాని, మహిళా రిజర్వేషన్ల అంశాన్ని తమ పార్టీ 1994లోనే తెరపైకి తెచ్చిందని గుర్తుచేశారు. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని,

➢ మిగతా 2వ పేజిలో..



## చంద్రుడి దిశగా అర్టెమిస్




**న్యూయార్క్ జనసంఘర్షణ**
అంతరిక్ష పరిశోధనల్లో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తూ అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ (నాసా) చేపట్టిన 'ఆర్టెమిస్-2' మిషన్ చంద్రుడి దిశగా దూసుకుపోతోంది. నలుగురు వ్యోమగాములతో కూడిన ఒరాయన్ వ్యోమనౌక ఇప్పటికే చంద్రుడి గురుత్వాకర్షణ పరిధిలోకి ప్రవేశించి, మరికొన్ని గంటల్లో అరుదైన రికార్డును నెలకొల్పనుంది. భారత కాలమానం ప్రకారం మంగళవారం తెల్లవారుజామున సుమారు 4:35 గంటల సమయంలో ఈ నౌక భూమి నుంచి గరిష్ఠంగా 2,52,757 మైళ్ల దూరానికి చేరుకోనుంది. మానవసహిత అంతరిక్ష యాత్రల చరిత్రలో భూమి నుంచి ఇంతటి సుదూర ప్రాంతానికి చేరుకోవడం ఇదే తొలిసారి కావడం విశేషం. గతంలో 1970లో

➢ మిగతా 2వ పేజిలో..

## ఇజ్రాయిల్‌కు విమాన సర్వీసులు రద్దు

### ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం




**న్యూఢిల్లీ జనసంఘర్షణ**
పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ ఉద్రిక్తతల ప్రభావం అంతర్జాతీయ విమానయాన రంగంపై పడింది. ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య దాడులు తీవ్రతరం కావడంతో ప్రయాణికుల

➢ మిగతా 2వ పేజిలో..

## ఇరాన్‌కు ట్రంప్ మరో హెచ్చరిక

**న్యూయార్క్ జనసంఘర్షణ**
పశ్చిమాసియాలో యుద్ధ జ్వాలలు అంతకంతకూ ఎగిసిపడుతున్నాయి. అంతర్జాతీయ ఇంధన రవాణాకు అత్యంత కీలకమైన హార్ముజ్ జలసంధిని ఇరాన్ మూసివేయడంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తక్షణమే జలసంధిని తెరవకపోతే ఇరాన్‌లోని విద్యుత్ ప్లాంట్లు, వంతెనలపై భీకర దాడులు తప్పవని, ఆ దేశం నరకాన్ని చూడాల్సి వస్తుందని తన సోషల్ మీడియా వేదికగా హెచ్చరించారు. 48 గంటల గడువు విధిస్తూ, కఠిన పదజాలంతో హెచ్చరికలు జారీ

➢ మిగతా 2వ పేజిలో..



# ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం

**మొదటిపేజీ తరువాయి..** అతీతంగా అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని, తమకు ప్రత్యర్థి పార్టీల ఎమ్మెల్యేలు శత్రువులు కాదని పేర్కొన్నారు. గతంలో సీఎం పర్యటనలు ఉంటే ప్రతిపక్ష నేతలను ముందస్తు అరెస్టులు చేసేవారని, కానీ తమ ప్రభుత్వం విపక్ష ఎమ్మెల్యేలను కూడా అభివృద్ధి భాగస్వాములుగా ఆహ్వానిస్తోందని గుర్తుచేశారు. ఇక్కడ కాంగ్రెస్ ఎమ్మెల్యేలు లేకపోయినా నిధుల కేటాయింపులో ఎలాంటి వివక్ష చూపడం లేదని స్పష్టం చేశారు. సంక్షేమ పథకాల గురించి ప్రస్తావిస్తూ.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుదారులకు సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.5,400 కోట్లు వెచ్చించామన్నారు. కుమురం భీమ్ వంటి వీరులు నిజాం నిరంకుశత్వంపై పోరాడిన ఈ గడ్డపై ఆధునిక విద్య, వైద్య సదుపాయాలను మెరుగుపరుస్తామని మాట ఇచ్చారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడలు, ఉపాధి మార్గాల వైపు మళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు, ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ముఖాముఖి చర్చకు సిద్ధమా

**మొదటిపేజీ తరువాయి..** విమర్శలు చేస్తున్నారని, ఆ పాత డేటా శకం 2023 డిసెంబర్‌తోనే ముగిసిపోయిందని రేవంత్ ఎద్దేవా చేశారు. ప్రస్తుతం పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ వృద్ధి రేటులో నంబర్ వన్ స్థానంలో ఉందని, 2024-25 ఆర్థిక సంవత్సరంలో 10.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని సాధించిందని సీఎం వివరించారు. రైతు సంక్షేమం కోసం తమ ప్రభుత్వం రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేసిందని, దీనివల్ల 25.36 లక్షల మంది రైతులకు లబ్ధి చేకూరిందని గుర్తుచేశారు. కేవలం 28 నెలల కాలంలోనే 67,763 ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని గణాంకాలతో సహా వెల్లడించారు. ఇదే సమయంలో కేరళ పరిస్థితిపై స్పందిస్తూ.. అక్కడ పారిశ్రామిక వృద్ధి కుంటుపడిందని, మేధో వలసలు (బ్రెయిన్ డ్రైన్) పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు.
మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఫేమస్ డైలాగ్ "నీ పో మోనే విజయన్" (వెళ్లు నాయనా విజయన్) అంటూ రేవంత్ రెడ్డి వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. త్వరలో కేరళలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా రేవంత్ రెడ్డి అక్కడ కాంగ్రెస్ తరఫున పర్యటించి పినరయి ప్రభుత్వంపై విమర్శలు చేయడంతో, ప్రతిగా కేరళ సీఎం తెలంగాణ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య మాటల యుద్ధం పతాక స్థాయికి చేరింది.

# ఉమ్మడి పౌర స్మృతి, ఒకే దేశం జమిలి ఎన్నికలు అమలుపై చర్యలు

**మొదటిపేజీ తరువాయి..** 2029 ఎన్నికల నాటికి ఇది అమలులోకి వచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గత పాలకుల కాలంలో ఎమర్జెన్సీ వంటి క్లిష్ట పరిస్థితులను, అణచివేతలను ఎదుర్కొని పార్టీని ఈ స్థాయికి తెచ్చిన కార్యకర్తల కృషిని ప్రధాని కొనియాడారు. ఆర్టికల్ 370 రద్దు అసాధ్యమని చాలామంది భావించినా, తమ ప్రభుత్వం దానిని సాకారం చేసి చూపించిందని ధీమా వ్యక్తం చేశారు. బ్రిటీష్ కాలం నాటి పాత చట్టాల రద్దు, నూతన పార్లమెంట్ భవన నిర్మాణం, అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన, ట్రిపుల్ తలాక్ రద్దు, పౌరసత్వ సవరణ చట్టం (జూూా) వంటి చారిత్రాత్మక నిర్ణయాలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. ఎన్డీయే కూటమి 25 ఏళ్లు పూర్తి చేసుకోవడం శుభపరిణామమని, కేవలం అధికారమే పరమావధిగా కాకుండా జాతి ప్రయోజనాలే లక్ష్యంగా ఈ కూటమి పనిచేస్తోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. భారత్‌ను అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా, అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడమే తమ అంతిమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

## చంద్రుడి దిశగా అర్టెమిస్

**మొదటిపేజీ తరువాయి..** నాసా చేపట్టిన అపోలో-13 మిషన్ నెలకొల్పిన రికార్డును ఇది అధిగమించనుంది. ఈ చారిత్రాత్మక యాత్రలో నాసా వ్యోమగాములు రీడ్ వైస్‌మెన్, విక్టర్ గ్లోవర్, క్రిస్టీనా కోచ్‌లతో పాటు కెనడాకు చెందిన జెరెమీ హాన్సన్ పాల్గొంటున్నారు. వీరు చంద్రుడి ఉపరితలానికి సుమారు 4 వేల మైళ్ల ఎత్తు నుంచి ప్రయాణిస్తూ జాబిల్లిని చుట్టి రానున్నారు. ముఖ్యంగా భూమికి ఎప్పుడూ కనిపించని చంద్రుడి రెండో వైపు (ఫార్ సైడ్) భాగాన్ని వీరు నిశితంగా పరిశీలించి ఫోటోలు తీయనున్నారు. ఈ ప్రక్రియ ముగిసిన అనంతరం వ్యోమనౌక భూమి వైపు తిరుగు ప్రయాణం కానుంది. అంతా సవ్యంగా సాగితే ఏప్రిల్ 10న వ్యోమగాములు సురక్షితంగా భూమికి చేరుకుంటారని నాసా శాస్త్రవేత్తలు వెల్లడించారు. ఈ మిషన్ విజయవంతమైతే భవిష్యత్తులో చంద్రుడిపై మానవ నివాసాల ఏర్పాటుకు మరిన్ని అవకాశాలు మెరుగుపడనున్నాయి.

## అమెరికా రెస్క్యూ ఆపరేషన్ సాహసోపేతం

**ట్రంప్‌కు నెతన్యాహు ప్రశంసలు**

**న్యూఢిల్లీ,ఏప్రిల్6 :** పశ్చిమ ఆసియాలో యుద్ధ వాతావరణం నెలకొన్న వేళ, అమెరికా చేపట్టిన సాహసోపేతమైన రెస్క్యూ ఆపరేషన్‌పై అంతర్జాతీయంగా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. ప్రమాదంలో చిక్కుకున్న అమెరికాకు చెందిన ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని సురక్షితంగా కాపాడిన తీరును ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహు కొనియాడారు. ఇరాన్ సరిహద్దుల సమీపంలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో, సాంకేతిక కారణాల వల్ల లేదా శత్రు దాడుల వల్ల అమెరికాకు చెందిన ఒక ఎఫ్-15 యుద్ధ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో అమెరికా సైన్యం మెరుపు వేగంతో స్పందించి, ఇరాన్ గగనతలాన శోధించి ఆ విమానంలోని సిబ్బందిని ప్రాణాలతో కాపాడిన సంగతి తెలిసిందే. ఈ విజయంపై నెతన్యాహు స్పందిస్తూ.. ఇది అమెరికా సైనిక సామర్థ్యానికి, అధ్యక్షుడు ట్రంప్ దృఢ నిశ్చయానికి నిదర్శనమని పేర్కొన్నారు. 'అమెరికన్ మిషన్ అత్యంత కచ్చితత్వంతో జరిగింది.

# ఇజ్రాయిల్‌కు విమాన సర్వీసులు రద్దు

**మొదటిపేజీ తరువాయి..** భద్రతను దృష్టిలో ఉంచుకుని భారత ప్రముఖ విమానయాన సంస్థ ఎయిర్ ఇండియా కీలక నిర్ణయం తీసుకుంది. మే 31వ తేదీ వరకు ఇజ్రాయెల్ రాజధాని టెల్ అవీవ్‌కు నడిపే అన్ని విమాన సర్వీసులను తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. యుద్ధ వాతావరణంలో విమాన సిబ్బంది మరియు ప్రయాణికుల క్షేమమే తమకు ప్రాధాన్యమని సంస్థ స్పష్టం చేసింది.
ఈ నిర్ణయం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే ప్రయాణికుల కోసం ఎయిర్ ఇండియా కొన్ని వెసులుబాటులను కల్పించింది. ఇప్పటికే టికెట్లు బుక్ చేసుకున్న వారు తమ ప్రయాణాన్ని రద్దు చేసుకుంటే, టికెట్ ధర మొత్తాన్ని రీఫండ్ చేస్తామని లేదా ఎటువంటి అదనపు రుసుము లేకుండా ఒకసారి ప్రయాణ తేదీని మార్చుకునే అవకాశం కల్పిస్తామని వెల్లడించింది. మే 31 తర్వాత అక్కడి పరిస్థితులను క్షుణ్ణంగా సమీక్షించిన అనంతరం సర్వీసుల పునరుద్ధరణపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని ఎయిర్ ఇండియా ప్రతినిధులు తెలిపారు. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితి వల్ల ఇప్పటికే పలు అంతర్జాతీయ విమానయాన సంస్థలు ఆ ప్రాంతానికి తమ సర్వీసులను నిలిపివేసిన విషయం తెలిసిందే.

# ఇరాన్‌కు ట్రంప్ మరో హెచ్చరిక

**మొదటిపేజీ తరువాయి..** చేసిన ట్రంప్.. ఇటీవల ఇరాన్ పర్వత ప్రాంతాల్లో చిక్కుకున్న అమెరికా ఎఫ్-15 యుద్ధ విమాన సిబ్బందిని సాహసోపేతంగా రక్షించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. అయితే, అమెరికా హెచ్చరికలను లెక్కచేయని ఇరాన్ ప్రతిదాడులకు సిద్ధమైంది. కువైట్, బహ్రెయిన్‌లలోని చమురు కేంద్రాలపై దాడులు చేస్తూనే, తమ దేశ పౌర కేంద్రాలను లక్ష్యంగా చేసుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని స్పష్టం చేసింది. అమెరికాకు చెందిన సీ-130 రవాణా విమానాలు, బ్లాక్ హాక్ హెలికాప్టర్లను కూల్చివేసినట్లు ఇరాన్ ప్రకటించింది. మరోవైపు, ఇరాన్‌లోని బుషెహర్ అణు విద్యుత్ కేంద్రంపై ఇజ్రాయెల్, అమెరికా దళాలు పదేపదే దాడులు చేయడంపై ఆ దేశ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. అణు కేంద్రాలపై దాడుల వల్ల రేడియో ధార్మిక పదార్థాలు విడుదలయ్యే ప్రమాదం ఉందని, ఇది పశ్చిమాసియా అంతటా పర్యావరణ విపత్తుకు దారితీస్తుందని ఐక్యరాజ్యసమితికి లేఖ రాశారు. ఈ దాడుల ప్రభావం టెహ్రాన్ కంటే గల్ఫ్ దేశాలపైనే ఎక్కువగా ఉంటుందని ఆయన హెచ్చరించారు. యుద్ధం కారణంగా ముడిచమురు ధరలు ఆకాశాన్నంటుతుండటంతో భారీ లాభాలు గడిస్తున్న ఇంధన కంపెనీలపై అదనపు పన్నులు విధించాలని జర్మనీ, ఇటలీ సహా ఐదు యూరోపియన్ దేశాలు ఈయూ కమిషన్‌ను కోరాయి. అటు లెబనాన్‌లోనూ పరిస్థితులు దారుణంగా ఉన్నాయి. బీరూట్‌పై ఇజ్రాయెల్ దళాలు బాంబుల వర్షం కురిపిస్తుండగా, ఐరాస శాంతి పరిరక్షక దళాలకు చెందిన నిఘా కెమెరాలను కూడా ధ్వంసం చేసినట్లు సమాచారం అందుతోంది. ఈ పరిణామాలు పశ్చిమాసియాను పెను విపత్తు దిశగా నెడుతున్నాయి.

# ఇచ్చిన హామీలు అమలు చేశాం

**మొదటిపేజీ తరువాయి..** చేసి రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తుచేశారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రతి నియోజకవర్గానికి 3,500 చొప్పున తొలి ఏడాదిలోనే మొత్తం 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామన్నారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పుల కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల' నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఇతర రాష్ట్రాల నేతలు ఆశ్చర్యపోతున్నారని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి భరోసా కల్పించేలా రూ.5 లక్షల ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రవేశపెట్టామని తెలిపారు. తామంతా రైతు కుటుంబాల నుంచి వచ్చిన వాళ్లమని, అందుకే పేదల అవసరాలు తమకు బాగా తెలుసని అన్నారు. తమ ప్రభుత్వానికి ప్రజల సంక్షేమమే పరమావధి అని, తమకు ఎటువంటి వ్యక్తిగత ఎజెండాలు లేవని ఆయన స్పష్టం చేశారు. తాజాగా పిప్రిలో రూ.1,238 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం ద్వారా జిల్లా ప్రగతికి బాటలు వేశామని డిప్యూటీ సీఎం పునరుద్ఘాటించారు.
బెంగాల్ ప్రచారంలోకి లియాండ్ర్ పేస్

## ఢిల్లీ అసెంబ్లీ వద్ద భద్రతా వైఫల్యం

**సెక్యూరిటీని ఛేదించుకుని దూసుకు వచ్చిన కారు**

**కారును స్వాధానం చేసుకుని, డ్రైవర్ అరెస్ట్**

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 6 :** ఢిల్లీ అసెంబ్లీ వద్ద సోమవారంనాడు కీలకమైన భద్రతా వైఫల్యం చోటుచేసుకుంది. సెక్యూరిటీని ఛేదించుకుని ఓ కారు దూసుకు వచ్చింది. ఉత్తరప్రదేశ్ రిజిస్ట్రేషన్‌తో ఉన్న ఒక వాహనం బలవంతంగా అసెంబ్లీ ఆవరణలోకి అడుగుపెట్టినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటన సంచలనం సృష్టించగా, ఢిల్లీ పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, గేట్ నెంబర్ 2 వద్దనున్న ఇనుప బ్యారియన్‌ను ఛేదించుకుంటూ ఒక వాహనం అసెంబ్లీ ఆవరణలోకి అడుగుపెట్టింది. వాహనం డ్రైవరు స్పీకర్ విజేందర్ గుప్తా కార్యాలయం వైపు దూసుకుపోయాడు. కార్యాలయం ముందు ఫ్లవర్ బోకే ఉంచడంతో పాటు స్పీకర్ కారుపై ఇంకు చల్లినట్టు గుర్తించారు. ఘటన అనంతరం వాహనం అక్కడి నుంచి వెళ్లిపోయింది. హైసెక్యూరిటీ జోన్‌లో ఈ ఘటన చోటుచేసుకోవడం భద్రతా ఆందోళనలను మరింత పెంచినట్టు చెబుతున్నారు. ఈ ఘటనపై అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు వెంటనే విచారణ చేపట్టారు. నిందితుడిని అరెస్టు చేసి కారును స్వాధీనం చేసుకున్నారు. కాగా, అసెంబ్లీ ప్రాంగణంలో ఉంచిన పుష్పగుచ్ఛంలో ఎలాంటి బాంబు లేదని పోలీసులు తేల్చారు. ప్రస్తుతం సీసీటీవీ ఫుటేజ్‌ను స్కానింగ్ చేసి వాహనం డ్రైవరు ఈ ఘటనకు పాల్పడడానికి కారణంపై విచారణ జరుపుతున్నారు. ఇటీవల ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సమయంలోనూ అసెంబ్లీకి బాంబు బెదిరింపులు వచ్చాయి. తాజా ఘటనతో హైసెక్యూరిటీ జోన్‌లో భద్రతా ఉల్లంఘనలు మరింత అందోళనలను కలిగిస్తున్నాయి.

# ఆరు గ్యారెంటీలపై గ్రామాలకు వెళితే తెలుస్తుంది

- **ఏ మేరకు అమలు చేశారు ప్రజలను అడగండి**
- **కేరళకు వెళ్లి అబద్దాలు ప్రచారం చేయడం కాదు**
- **మాజీమంత్రి జగదీశ్ రెడ్డి విమర్శలు**

నల్లగొండ, ఏప్రిల్6 : కేరళం రాష్ట్రంలో ఎన్నికల ప్రచారానికి వెళ్లి గొప్పలు చెప్పడం తప్ప, అక్కడ రేవంత్‌ను చూసి ఓటేసేదెవరిన మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి అన్నారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి గత అసెంబ్లీ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు పూర్తి స్థాయిలో అమలయ్యాయని నిరూపించగలరా అని సవాల్ చేశారు. శాసనసభలో బీఆర్ఎస్ సభ్యులు ప్రజలకు ఇచ్చిన హామిలపై సర్కారును ప్రశ్నిస్తే సమాధానం చెప్పలేని పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ధ్వజమెత్తారు.
సీఎం స్థాయిని రేవంత్‌రెడ్డి దిగదార్చేలా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ భవిష్యత్తును అభాసుపాలు చేస్తున్న రేవంత్‌రెడ్డి ఎక్కవ కాలం ప్రజల్లో నిలువలేరని అన్నారు. ఇతర రాష్ట్రాలకు వెళ్లి రేవంత్ మన పరువు తీస్తున్నారని విమర్శించారు. గ్రామాల్లో తిరిగి తాము ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఎలా అమలు చేస్తున్నామో ప్రజలను అడిగితే చెబుతారని అన్నారు. ప్రధాన అంశాలైన గవర్నర్ ప్రసంగం, బడ్జెట్ పద్దులపై చర్చలు నడుస్తున్న సమయంలో సీఎం రేవంత్ ఎన్నికల ప్రచారానికి వెళ్లాడని వివరించారు. గజ్వేల్‌లోని మాజీ సీఎం కేసీఆర్ క్యాంపు ఆఫీసుపై చేసిన దాడి ప్రభుత్వ కార్యాలయంపై దాడేనన్నారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు వెల్లడించారు. బీఆర్ఎస్ పాలనలో జరిగిన అభివృద్ధిని ఓర్వలేని కాంగ్రెస్, బీజేపీలు కేసీఆర్‌పై బురజల్లే ప్రయత్నం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని బీజేపీ మంత్రి పార్లమెంట్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై నెగెటివ్‌గా మాట్లాడారని, ఆయనకు తన శాఖపై పూర్తి అవగాహన లేదన్నారు. స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఏ పార్టీలో ఉన్నాడో ఆ నియోజకవర్గ ప్రజలతో రెఫరెండం పెట్టిస్తే తెలుస్తుందన్నారు. బయటకు వస్తే కాంగ్రెస్ అంటూ, విచారణ జరిపితే ఎమ్మెల్యే పదవి పోతుందని బీఆర్ఎస్‌లో ఉన్నానని కడియం శ్రీహరి చెప్పడం ఊసరవెల్లి రాజకీయాన్ని తలపిస్తున్న దన్నారు. మేడారం జాతరలో నాసిరకం పనులు చేయడంతోనే రెండు టన్నుల బండరాయి బాలుడి కాలుపై పడి తీవ్ర గాయాలవడంతో వైద్యులు ఆపరేషన్ చేసి కాలు తొలగించారని అన్నారు. ప్రమాదాలపై తక్షణమే విచారణ జరిపి బాధ్యులైనవారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పాలనలో భూగర్భ జలాలు సమృద్ధి ఉంటే కాంగ్రెస్ పాలనలో అడుగంటుతున్నాయని, దీంతో వ్యవసాయ బావుల్లో రైతులు పూడిక తీస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో నడిచేది ప్రజాపాలన కాదని, ప్రజాపీడిత పాలన అని ఆయన ఆరోపించారు. తెలంగాణలో ఫ్యాక్ష న్ రాజకీయాలు, దాడులకు సీఎం రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నాడని విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెస్ ఇచ్చిన హామిలపై నిలదీస్తుంటే దిక్కుతోచని స్థితిలో కాంగ్రెస్ దాడులకు తెగబడుతున్నదన్నారు. హామిలు మరిచి దాడులతో డైవర్షన్, కరప్షన్ పాలిటిక్స్ చేస్తున్నదని ఆరోపించారు. ఫ్యాక్షన్ రాజకీయాలు చేసే వారికి ఎలా బుద్ధి చెప్పాలో తెలంగాణ ప్రజానికానికి తెలుసని ఆయన పేర్కొన్నారు.

# ఎక్స్ కేటగిరి భద్రత కల్పించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 6 : పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల వేళ ఇటీవల బీజీపీలో చేరిన టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్‌కు కేంద్ర హోం శాఖ 'ఎక్స్' కేటగిరీ భద్రత కల్పించింది. ఇందులో భాగంగా సీఐఎస్ఎఫ్ సిబ్బందిని ఆయన భద్రత కోసం కేటాయించింది. పశ్చిమబెంగాల్ రాజకీయాల్లో చురుకైన పాత్ర పోషించేందుకు లియాండర్ పేస్ సిద్ధపడుతుండటంతో కేంద్ర హోంశాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. యాభై రెండేళ్ల లియాండర్ పేస్ గత వారం బీజేపీలో చేరారు. తాను లాంఛనపూర్వకంగా పార్టీలో చేరలేదని, ఒక బాధ్యతతో, దేశానికి సేవచేసే లక్ష్యంతో బీజేపీలో చేరినట్టు చెప్పారు. బీజేపీలో చేరడానికి ముందు మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ తరఫున గత ఎన్నికల్లో ఆయన ప్రచారం చేశారు. పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారం సాగించే స్టార్ క్యాంపెయినర్ల జాబితాలో లియాండర్ పేస్‌ను కూడా బీజేపీ చేర్చింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్‌షా, మిథున్ చక్రవర్తి, కంగానా రనౌత్ తదితరులు కూడా పార్టీ స్టార్ క్యాంపెయినర్లుగా ప్రచారంలో ఉన్నారు. కాగా, బెంగాల్‌కు రెండు దఫాలుగా ఏప్రిల్ 23, 29 తేదీల్లో ఎన్నికలు జరుగనున్నాయి. మే 4న ఫలితాలు వెలువడతాయి.

# ప్రజ్ఞా మండలి సంకల్పం.. గ్రామ వికాసానికి కొత్త మార్గం!

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ చురుకైన పాత్ర
- గ్రామ దత్తత'తోనే సంపూర్ణ సామాజిక వికాసం

ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)

ఆధ్యాత్మిక విజ్ఞానం కేవలం పూజలకే పరిమితం కాకుండా, సమాజ నిర్మాణంలో భాగస్వామ్యం కావాలనే గొప్ప లక్ష్యంతో గాయత్రీ పరివార్ సరికొత్త అడుగు వేసింది. మాతా భగవతి దేవి శర్మ జన్మ శతాబ్ది ఉత్సవాల నేపథ్యంలో, దక్షిణ భారత మినీ శాంతికుంజ్‌గా విరాజిల్లుతున్న నారాకోడూరు గాయత్రీ శక్తిపీఠంలో నిర్వహించిన 'ప్రశిక్షణ గోష్ఠి' ఒక చారిత్రాత్మక నిర్ణయానికి వేదికైంది. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయకర్త డాక్టర్ సతీష్ ఖండేల్వాల్ తన విశిష్ట ప్రసంగంతో అందరినీ ఆలోచింపజేశారు. భవిష్యత్ భారతం గ్రామాల్లోనే ఉందని, ప్రతి ప్రజ్ఞా మండలి కనీసం రెండు గ్రామాలను దత్తత తీసుకున్నప్పుడే మాతాజీ ఆశయాలు నెరవేరుతాయని ఆయన ఉద్ఘాటించారు. శాంతికుంజ్ ప్రతినిధి నరేష్ ఠాకూర్ జీ పర్యవేక్షణలో జరిగిన ఈ సదస్సులో డాక్టర్ ఖండేల్వాల్ మాట్లాడుతూ.. ప్రతి ఇంటికీ గాయత్రీ యజ్ఞాన్ని తీసుకెళ్లడమే కాకుండా, యువతలో సంస్కారాలను పెంపొందించడం, మహిళా మండలిల ద్వారా చైతన్యం తీసుకురావడం తక్షణ అవసరమని పేర్కొన్నారు. ఆయన నేతృత్వంలో భద్రాద్రి జిల్లా నుంచి తరలివచ్చిన భారీ కార్యకర్తల బృందం, గ్రామ వికాసం కోసం కఠిన సంకల్పం తీసుకుంది. కేవలం వ్యక్తిగత సాధనతో ఆగిపోకుండా, సామాజిక పరివర్తన కోసం క్షేత్రస్థాయిలో పనిచేయాలని, దత్తత తీసుకున్న గ్రామాల్లో విద్యా, ఆరోగ్య, ఆధ్యాత్మిక విలువల పెంపునకు కృషి




చేస్తామని ఖండేల్వాల్ హామీ ఇచ్చారు. తెలుగు రాష్ట్రాల నుండి హాజరైన వందలాది మంది కార్యకర్తలకు ఆయన కార్యాచరణ దిశానిర్దేశం చేస్తూ, ఒక బాధ్యతాయుతమైన నాయకుడిగా ఈ మహత్కార్యంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అశ్విని సుబ్బారావు జీ, ఎం.ఎస్. రాజు జీ వంటి ప్రముఖులతో పాటు భద్రాద్రి జిల్లా ప్రతినిధులు బాలకృష్ణ, సంజయ్, రఘు, లతా, సుకన్య తదితరులు పాల్గొని డాక్టర్ ఖండేల్వాల్ సంకల్పానికి సంఘీభావం తెలిపారు.

# బయ్యారం మండలంలో ఎమ్మెల్యే కోరం కనకయ్య పర్యటన

ఇల్లెందు ప్రతినిధి( జన సంఘర్షణ)

బయ్యారం మండలంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య సోమవారం పర్యటించారు. ఈ సందర్భంగా బయ్యారం గ్రామంలో వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. రైతులు మధ్యవర్తులపై ఆధారపడకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటలను అమ్ముకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కేంద్రం ద్వారా మండలంలోని రైతులకు న్యాయమైన ధర లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 80 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) కింద రూ.23 లక్షల 16 వేల చెక్కులను ఎమ్మెల్యే కోరం కనకయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక




సర్పంచ్ గుగులోత్ శాంతి కిషన్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రైతుల సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. గత ప్రభుత్వం రైతుల సమస్యలను పట్టించుకోలేదని విమర్శించారు. ఇల్లందు నియోజకవర్గంలో మొక్కజొన్న, వరి సాగు అధికంగా జరుగుతుందని పేర్కొంటూ, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోనే ముందుగా కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని చెప్పారు. సన్నవడ్లకు గిట్టుబాటు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని, రైతు భరోసా, వ్యవసాయ యాంత్రికరణ పరికరాలపై సబ్సిడీలు అందిస్తున్నామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, ఎంఆర్ఓ నాగరాజు, మండల వ్యవసాయ అధికారి రాజు, జెగ్గుతండా సర్పంచ్ బొల్లి జయంతి, మాజీ ఎంపీపీ గుగులోత్ కిషన్, ఉపసర్పంచ్ ఎనుగుల ఉమా రంజిత్, జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు కొండపల్లి లక్ష్మీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ రెడ్డి, తదితర ప్రజాప్రతినిధులు, రైతులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


# పందుల ఫామ్ దుర్వాసనతో గ్రామంలో భయాందోళన

- స్వైన్ ఫ్లూ సహా అంటువ్యాధుల ముప్పు... చిన్నారుల ఆరోగ్యం ప్రమాదంలో!

సింగరేణి ప్రతినిధి :(జన సంఘర్షణ )

సింగరేణి మండలం గుంపెల్లగూడంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గ్రామంలో ఉన్న పందుల ఫామ్ కారణంగా తీవ్ర దుర్వాసన వ్యాపిస్తూ ప్రజల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతోందని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా చిన్నారులు అనారోగ్యానికి గురవుతున్న ఘటనలు పెరుగుతుండటంతో గ్రామంలో భయాందోళన నెలకొంది. పందుల ఫామ్ నుండి వస్తున్న భరించలేని దుర్వాసనతో ప్రజలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి ఏర్పడింది. చిన్న పిల్లలు జ్వరం, దగ్గు, చర్మవ్యాధులు, గజ్జి వంటి సమస్యలతో బాధపడుతున్నారని తల్లిదండ్రులు చెబుతున్నారు. పరిశుభ్రత లోపం, మలమూత్రాల సరైన నిర్వహణ లేకపోవడం వల్ల సంక్రమణ వ్యాధులు వ్యాపించే ప్రమాదం మరింత పెరిగిందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక స్వైన్ ఫ్లూ వంటి ప్రమాదకర వ్యాధులు, గాలి ద్వారా వ్యాపించే జ్వరాలు, చర్మ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని ప్రజలు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఈ పరిస్థితి కొనసాగితే గ్రామ ప్రజల ఆరోగ్యం పూర్తిగా ప్రమాదంలో పడే అవకాశం ఉందని వారు హెచ్చరిస్తున్నారు. ఈ ఘటనపై గ్రామ సర్పంచ్ గుగులోతు కృష్ణవేణి, గ్రామ పెద్ద వీరబాబు, పంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్ శంకర్ తీవ్రంగా స్పందించారు. ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో పడేసే విధంగా పందుల ఫామ్ నిర్వహించడం ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. గ్రామంలో చిన్నారుల ఆరోగ్యం దెబ్బతింటుండటం అత్యంత ఆందోళనకరమని, వెంటనే సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. పందుల ఫామ్‌ను గ్రామానికి దూరంగా తరలించాలన్నది ప్రజల ఏకగ్రీవ డిమాండ్ అని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే గ్రామస్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని గ్రామ



నాయకులు హెచ్చరించారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటం ప్రభుత్వ బాధ్యత అని వారు స్పష్టం చేశారు.

# పుట్టిన గడ్డపై మమకారం సేవా పథంలో ఎన్నారై దంపతులు

- ఎంఈఓ ఉమాశంకర్ చొరవతో సర్కారు బడికి ఎన్నారై భరోసా!

కారేపల్లి ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)

నేటి కాలంలో పుట్టినరోజు వేడుకలంటే వేల రూపాయల ఆడంబరాలు, విందు వినోదాలకే పరిమితమవుతున్న తరుణంలో.. అమెరికాలో స్థిరపడిన ఓ దంపతులు తమ సేవా దృక్పథంతో కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టారు. కారేపల్లికి చెందిన ఎన్నారై బానోత్ వంశీకృష్ణ - దివ్య దంపతులు తమ కుమార్తె 'నైరా' పుట్టినరోజును పురస్కరించుకుని, ఆడంబరాలకు స్వస్తి చెప్పి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భవిష్యత్తుకు భరోసానిచ్చారు. ఇల్లందులోని ఎం.ఎం.పి.ఎస్ మొహల్లా నంబర్ 16 పాఠశాల విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించేలా స్పోర్ట్స్ టీ-షర్టను పంపిణీ చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఆంగోత్ రమేష్ పర్యవేక్షణలో అత్యంత క్రమశిక్షణతో జరిగిన ఈ కార్యక్రమంలో ఇల్లందు ఎస్సై సమ్మిరెడ్డి, ఎంఈఓ ఉమాశంకర్ పాల్గొని





దాతల కృషిని కొనియాడారు. విదేశాల్లో ఉన్నా మాతృభూమిపై మమకారంతో, పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పడటం గర్వకారణమని, ఇటువంటి సేవా కార్యక్రమాలు సమాజంలో ఇతరులకు ప్రేరణగా నిలుస్తాయని పేర్కొన్నారు. కేవలం కేక్ కటింగ్స్, వేడుకలకే పరిమితం కాకుండా, తమ సంతోషాన్ని పదిమంది విద్యార్థుల చిరునవ్వుల్లో వెతుక్కున్న ఈ దంపతుల ఆలోచన ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేస్తోంది. ఈ సందర్భంగా విద్యార్థులకు క్రీడా దుస్తులను పంపిణీ చేసిన ఎంఈఓ ఉమాశంకర్ మాట్లాడుతూ.. విదేశాల్లో ఉన్నా పుట్టిన గడ్డపై మమకారంతో విద్యాభివృద్ధికి సహకరిస్తున్న దాతల ఉదారతను కొనియాడారు. విద్యార్థులు ఇటువంటి ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, సామాజిక బాధ్యతను అలవరుచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# ఫలించిన సలీం అన్న కృషి..

హైదరాబాద్ సిటిబ్యూరో / ఏప్రిల్ 6(జనసంఘర్షణ )




చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయాలని హైదరాబాద్ కలెక్టర్‌కు జనవరి 8 2026న వినతి పత్రం అందించాడు. జి ఎచ్ ఏం సి డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి మేడంకి వారి నివాసంలో ఫిబ్రవరి -14 -2026న వినతి పత్రం అందించారు . ఫిబ్రవరి 20 తారీకు 2026 న జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కవాడిగూడ పుష్పలత గారికి వినత పత్రం అందించారు. జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సికింద్రాబాద్ మంగతాయారుకి ఏప్రిల్ 2-2026 తారీఖు న వినత పత్రం అందించారు. ఏప్రిల్ 2 2026న అదే రోజున జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ మేడం అప్రూవల్ ఇచ్చింది. ఏప్రిల్ 6-2026 న జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ సికింద్రాబాద్ మంగతాయారు, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ కావడిగుడ పుష్పలత, డిప్యూటీ కమిషనర్ ప్రవీణ్ కుమార్ ఇందిరమ్మ ఆల్పా క్యాంటీన్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర విద్యార్థి నిరుద్యోగ చేసి నాయకుడు డి సలీమ్ ను కమిషనర్లు మెచ్చుకున్నారు. పట్టుదలతో అధికారులు మెప్పించి విద్యార్థులకు ఉపయోగ ఉంటుందని కృషి చేశారని జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఉద్యోగులు విద్యార్థులు పాల్గొన్నారు. అక్కడ ఉన్న విద్యార్థులు నిరుద్యోగ జేసి చైర్మన్ డి సలీం ను సన్మానం చేశారు.

# జెఏసి నాయకుడు సలీమ్‌కు సన్మానం...

హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 6(జనసంఘర్షణ )



చిక్కడపల్లి సిటీ సెంటర్ లైబ్రరీలో ఇందిరమ్మ అల్పాహార క్యాంటీన్ ఏర్పాటు చేయడంలో కృషి చేసినందుకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి నాయకుడు జేఏసీ నాయకుడు డి సలీమ్ కు సన్మానం చేసిన చిక్కడపల్లి విద్యార్థులు.

# 47వ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

రుద్రూర్: ఏప్రిల్ 07( జన సంఘర్షణ)



నిజామాబాద్ జిల్లా రుద్రూర్ మండల కేంద్రంలో బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. బీజేపీ మండల అధ్యక్షుడు ఆలపాటి హరికృష్ణ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. వారసత్వ రాజకీయాలు తమ పార్టీలో ఉండవన్నారు. కష్టపడిన కార్యకర్తలను కడుపున పెట్టుకునే ఏకైక పార్టీ అన్నారు. ఈ కార్యక్రమంలో రుద్రూర్ మండల ప్రధాన కార్యదర్శి ఏముల గజేందర్, వడ్ల సాయినాథ్, మండల సీనియర్ నాయకులు తోటశంకర్, కటికరామరాజు, బోజిగొండ అనిల్, పార్వతి మురళి, చిదురా మహిపాల్, బేగరిశివప్రసాద్,కుర్లెపు గంగాధర్, రేపల్లి సాయిప్రసాద్, ధర్మవరం వెంకటేష్, శ్రీనివాస్, తెల్లరవి కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# అక్రమ మొరం తవ్వకాలపై సిసిఎస్ మెరుపుదాడి

- వాహనాలు స్వాధీనం : పోలీస్ కమీషనర్ వెల్లడి



నిజామాబాద్ . ఏప్రిల్ 7 (జన సంఘర్షణ )

నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య ఆదేశాల మేరకు సిసిఎస్ ఏసీపీ మస్తాన్ అలీ ఆధ్వర్యంలో సిసిఎస్ సిబ్బంది అక్రమ మొరం తవ్వకాలపై మెరుపుదాడి నిర్వహించారు. నందిపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని పలుగుట్ట వెనుక భాగంలో అక్రమంగా మొరం తవ్వకాలు జరుగుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా అక్రమ తవ్వకాలకు ఉపయోగిస్తున్న 3 టిప్పర్లు, 2 జెసిబి యంత్రాలు, 1 ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాహనాలను తదుపరి చర్యల కోసం నందిపేట్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ కు అప్పగించినట్లు అధికారులు తెలిపారు. అక్రమ తవ్వకాలపై పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటారని పోలీస్ కమీషనర్ హెచ్చరించారు.

# దేశం ప్రథమం..ఆ తర్వాతే పార్టీ.. చివరగా మనం..



- గాంధీ నగర్ కార్పొరేటర్ పావని వినాయకుమార్

హైదరాబాద్ సిటిబ్యూరో /ఏప్రిల్ 6( జనసంఘర్షణ )

ఇది కేవలం నినాదం కాదు, ప్రతి బిజెపి కార్యకర్త జీవన వేదం. అన్నారు గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్. భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గాంధీనగర్ డివిజన్ అశోక్ నగర్ లోని బూత్ నెం: 271లో బూత్ అధ్యక్షుడు నీరజ్ గైక్వాడ్ బిజెపి జెండా ఆవిష్కరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 'దేశం ప్రథమం.. ఆ తర్వాతే పార్టీ.. చివరగా మనం' ఇది కేవలం నినాదం కాదు, ప్రతి బిజెపి కార్యకర్త నరనరాన జీర్ణించుకున్న జీవన వేదం. శ్యామా ప్రసాద్ ముఖర్జీ జాతీయవాదం, దీనదయాళ్ అంత్యోదయ, వాజ్ పేయి సుపరిపాలన.. వీటన్నింటి కలయికే నేటి మోదీ 'వికసిత్ భారత్' సంకల్పం. ఎన్నో అవమానాలు, దాడులు, బలిదానాలను దాటుకుని ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా ఎదిగిన మన జైత్రయాత్ర అనన్య సామాన్యం అని అన్నారు. బిజెపి కార్యకర్తలకు, అభిమానులకు పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి. నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, పీ.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, సాయి గౌడ్, శేషికాంత్, బిజెపి కార్యకర్తలు, స్థానికులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం · తెలుగు దినపత్రిక
మంగళవారం
07 ఏప్రిల్ 2026

# వార్షిక పరీక్షలు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం

❑ ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతిరోజు నిర్దేశిత సమయానికి పరీక్షా పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు.



బోధన్ : ఏప్రిల్ 06 జన సంఘర్షణ

బోధన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల కరస్పాండెంట్లు, ప్రధానోపాధ్యాయులతో సోమవారం మధ్యాహ్నం మండల పరిషత్ కార్యాలయం సమావేశ హాల్‌లో సమీక్షా సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మండల విద్యాధికారి నాగయ్య మాట్లాడుతూ..ప్రభుత్వ ఆదేశాల మేరకు ఒకటి నుండి తొమ్మిదవ తరగతుల వార్షిక పరీక్షలు ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయని తెలిపారు. అందువల్ల ప్రతి పాఠశాల వారు తప్పనిసరిగా పరీక్షలు సజావుగా నిర్వహిస్తామని డిక్లరేషన్‌ను మండల విద్యా మాల కేంద్రంలో సమర్పించి, ప్రతిరోజు నిర్దేశిత సమయానికి పరీక్షా పత్రాలను తీసుకెళ్లాలని సూచించారు. అలాగే, ముందస్తుగా ఎటువంటి అడ్మిషన్లు చేపట్టరాదని స్పష్టంగా హెచ్చరించారు. ప్రభుత్వ నియమాలకు వ్యతిరేకంగా అడ్మిషన్లు నిర్వహించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలు ఏకో క్లబ్‌లకు సంబంధించిన వివరాలను తప్పనిసరిగా ఆన్లైన్‌లో నమోదు చేయాలని, అలాగే పాఠశాలలకు సంబంధించిన ఫోటోలను జిఐఎస్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. అవసరమైన అనుమతులు లేకుండా పాఠశాలలు ప్రారంభించిన పక్షంలో కూడా చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరాన్ని దృష్టిలో ఉంచుకుని, పాఠశాల ప్రాంగణంలో పుస్తకాలు, నోట్‌బుక్స్ అమ్మకాలు నిర్వహించరాదని ముందస్తుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోధన్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్ల రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది: ఐఎఫ్టియు

ఇల్లెందు, ప్రతినిధి ఏప్రిల్ 6: (జన సంఘర్షణ)


కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేసే వరకు పోరాటం కొనసాగుతుందని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర ఉపాధ్యక్షులు జే. సీతారామయ్య స్పష్టం చేశారు. ఏప్రిల్ 8ను ప్రతిజ్ఞ దినంగా పాటించాలని ఆయన కార్మికులకు పిలుపునిచ్చారు. సోమవారం ఇల్లెందులోని ఐఎఫ్టియు కార్యాలయంలో నిర్వహించిన ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1929 ఏప్రిల్ 8న షహీద్ భగత్ సింగ్, బట్కేశ్వర్ దత్తులు బ్రిటిష్ పార్లమెంటులో పొగబాంబులు విసిరిన సంఘటనను గుర్తుచేశారు. బ్రిటిష్ పాలకులు కార్మికులు, ప్రజా ఉద్యమాలను అణచివేయడానికి నిర్బంధ చట్టాలు తీసుకొచ్చిన నేపథ్యంలో ఆ చర్యకు దిగారని వివరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం కూడా పిడికెడు కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసం కార్మికుల హక్కులను హరించే విధంగా నాలుగు లేబర్ కోడ్లను అమలు చేయాలని ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు. కార్మిక వర్గం పోరాటాల ద్వారా సాధించిన 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, కొత్త కోడ్లతో వారి హక్కులను దెబ్బతీస్తున్నారని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా 8 గంటల పనిదినం అమలులో ఉన్నప్పటికీ, కొత్త లేబర్ కోడ్ల ద్వారా పనిగంటలను 12 నుండి 14 గంటలకు పెంచే అవకాశాన్ని కల్పించడం తీవ్రంగా ఆందోళన కలిగిస్తోందన్నారు. అందుకే కార్మిక వర్గం ఏకమై ఈ కోడ్లకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఏప్రిల్ 8న ప్రతిజ్ఞ దినం సందర్భంగా కార్మికులు నల్లజెండాలతో నిరసనలు చేపట్టి, పని ప్రదేశాల్లో లేబర్



కోడ్ల రద్దు కోసం పోరాటం కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశానికి ఏరియా కమిటీ అధ్యక్షులు రావూరి ఉపేందర్ రావు అధ్యక్షత వహించగా, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కే. సారంగపాణి, ఎండి. రాసుద్దీన్ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల శ్రీనివాస్, నరాటి వెంకన్న, రామిశెట్టి నరసింహారావు, శ్రీనివాస్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రక్షణ - ఆరోగ్య సేవలకు అరుదైన సంగమం..

❑ డాక్టర్ నాగార్జున వివాహ వేడుకలో ప్రముఖుల సందడి!



కొత్తగూడెం ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)

సమాజానికి రక్షణ ఇచ్చే పోలీస్ శాఖ, ప్రాణాలను కాపాడే వైద్య శాఖ.. ఈ రెండింటి కలయికతో జరిగిన ఒక వేడుక జిల్లాలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భద్రాద్రి కొత్తగూడెం త్రీ టౌన్ ఏఎస్ఐ బండ్ల రఘు - శ్రీదేవి దంపతుల కుమారుడు, సుజాతనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు చేరువైన డాక్టర్ నాగార్జున, హక్సీత ల వివాహ రిసెప్షన్ వేడుక అత్యంత వైభవంగా జరిగింది. ఈ వేడుకకు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చింతలపూడి జగన్ హాజరై, నూతన వధువరులను ఆశీర్వదించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఒకవైపు శాంతిభద్రతల పరిరక్షణలో తండ్రి రఘు అందిస్తున్న అంకితభావం కలిగిన సేవలు, మరోవైపు వైద్య వృత్తిలో కుమారుడు నాగార్జున గారు చూపుతున్న చొరవ.. ఆ కుటుంబానికి ఉన్న సామాజిక గౌరవాన్ని మరింత పెంచాయి. వివిధ రాజకీయ పార్టీల నేతలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఈ వేడుక ఒక ఆత్మీయ సమ్మేళనాన్ని తలపించింది. నూతన దంపతులు తమ వృత్తి ధర్మాలను పాటిస్తూనే, సమాజ సేవా మార్గంలోనూ ఆదర్శంగా నిలవాలని అతిథులు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# నిర్వాసితుల పక్షాన నిరంతర పోరాటం..

❑ చందావత్ రమేష్ బాబు ధర్మయుద్ధం!



ఇల్లందు ఏప్రిల్ 06 ( జన సంఘర్షణ)

జెకె-5 ఓసీ విస్తరణ పేరుతో తరతరాలుగా నివసిస్తున్న ప్రజలను రోడ్డున పడేయాలని చూస్తున్న సింగరేణి అధికారుల తీరుపై సర్పంచ్ చందావత్ రమేష్ బాబు తన డిమాండ్ల అస్త్రంతో విరుచుకుపడ్డారు. జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్‌ను కలిసిన అఖిలపక్ష బృందం, కేవలం ఖాళీ చేయమనడం కాకుండా నిర్వాసితులకు రాజ్యాంగబద్ధంగా అందాల్సిన హక్కుల పట్టికను ముందుంచింది. ముఖ్యంగా గతంలో జెకె-5 ఓసీ నిర్వాసితులకు అందించిన తరహాలోనే పూర్తిస్థాయి ఆర్ అండ్ ఆర్ (ఆర్ �d ఆర్) ప్యాకేజీ అమలు చేయాలని, కుటుంబంలోని ప్రతి వ్యక్తికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని రమేష్ బాబు గట్టిగా డిమాండ్ చేశారు. కొత్త ఇళ్లు నిర్మించుకునే వరకు అకామిడేషన్ కల్పించడంతో పాటు, ఆర్ అండ్ ఆర్ కాలనీల్లో అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, బాధితులకు తక్షణమే రెవెన్యూ పట్టాలు అందజేయాలని ఆయన స్పష్టం చేశారు. అలాగే, బాధితుల సంక్షేమం కోసం రెండు గ్రామ పంచాయతీలను సింగరేణి దత్తత తీసుకోవాలని, ప్రైవేట్ విద్యుత్ కనెక్షన్ల భారం తొలగించి ప్రభుత్వ విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని కోరారు. "ముత్తాతల కాలం నుండి సింగరేణికే రక్తాన్ని ధారపోసిన కుటుంబాలకు ఈరోజు కనీస నోటీసులు కూడా ఇవ్వకుండా ఖాళీ చేయమనడం అమానుషం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు పోరాటం ఆగదని, సింగరేణి యాజమాన్యం తన మొండి వైఖరిని వీడకపోతే భవిష్యత్ కార్యాచరణ తీవ్రంగా ఉంటుందని రమేష్ బాబు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురికి జైలు శిక్ష

బోధన్ : ఏప్రిల్ 06 జన సంఘర్షణ



బోధన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపిస్తున్న పెగడపల్లి గ్రామానికి చెందిన వై .వెంకటరమణకు పది వేల రూ. జరిమానాతో పాటు నాలుగు రోజుల జైలు శిక్ష, రాకసిపేట్‌కు చెందిన బాలచందర్‌కు 10వేలు రూ. జరిమానాతో పాటు రెండు రోజుల శిక్ష, అబ్దుల్ గఫార్‌కు నాలుగు రోజుల జైలు శిక్ష బోధన్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ శేష తల్ప సాయిశిక్ష విధించినారు. మద్యం తాగి వాహనాలను నడపరాదని ప్రమాదాలకు గురి కావద్దని తాగి వాహనాలను నడిపిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. బోధన్ పట్టణ ఎస్ హెచ్ ఓ వెంకట్ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు.

# యువత విలువైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దు: సీఐ

భిక్కనూర్, ఏప్రిల్ 06 ( జన సంఘర్షణ )




కామారెడ్డి జిల్లా, భిక్కనూర్ మండలంలో యువత తమ విలువైన జీవితాన్ని పేకాట, ఐపీఎల్ బెట్టింగ్లతో నాశనం చేసుకోవద్దని సర్కిల్ ఇన్స్పెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. ఎవరైనా ఐపీఎల్ బెట్టింగ్లకు పాల్పడితే తమకు సమాచారం అందించా లన్నారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామన్నారు. బెట్టింగ్లకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# కన్నీటి 'గూడు': అగ్నికి ఆహుతైన వృద్ధ దంపతుల కలలు!

❑ బతుకు చిత్రం వృద్ధాప్యంలో అగ్నిపరీక్ష!



ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)

విధి ఆ వృద్ధ దంపతులను వెక్కిరించింది.. కష్టార్జితంతో పోగేసుకున్న గూడు కాస్తా కళ్లముందే కాలి బూడిదైంది. ఇల్లందు రైల్వే గేట్ సమీపంలోని ( సి ఎస్ పి) బస్తీలో జరిగిన విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదం కల్తీ సీతారాములు అనే వృద్ధుడి కుటుంబాన్ని రోడ్డున పడేసింది. ఈ అగ్నిప్రమాదంలో మూడు గదులు పూర్తిగా దగ్ధమవడమే కాకుండా, ఇంట్లో ఉన్న సామాగ్రి, నిత్యావసరాలు కాలి ముద్దయ్యాయి. ఏడేళ్ల క్రితమే కన్నకూతురు కన్నుమూయగా, ఆమె వదిలి వెళ్లిన ఇద్దరు చిన్నారులను రెక్కలు ముక్కలు చేసుకుని చూసుకుంటుంది. ఆ వృద్ధ జంటకు, ఇప్పుడు తలదాచుకునేందుకు నీడ కూడా లేకుండా పోయింది. కనీసం కట్టుబట్టలు కూడా మిగల్చని ఈ ప్రమాదం వారిని కోలుకోలేని దెబ్బ తీసింది. శేష జీవితంలో మనవళ్ల భవిష్యత్తు కోసం శ్రమిస్తున్న ఈ నిరుపేద కుటుంబం, తమను ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే మానవతా దృక్పథంతో ఆదుకోవాలని కన్నీరుమున్నీరవుతున్నారు. అన్నీ కోల్పోయి అనాధలుగా మిగిలిన ఈ వృద్ధులను ఆదుకోవాల్సిన బాధ్యత ఇప్పుడు సమాజంపై ఉంది.

# యాడారంలో భారతీయ జనతాపార్టీ ఆవిర్భావ దినోత్సవం



బీబీపేట, ఏప్రిల్ 06 ( జన సంఘర్షణ )

కామారెడ్డి జిల్లా, బిబిపెట్ మండలం యాడారం గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా సోమవారం జండా ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి గ్రామ అధ్యక్షుడు పిడుగు కిషోర్, గ్రామ బూత్ అధ్యక్షులు సుద్దాల రాజు, మామిడి రమేష్, మండల నాయకులు పిడుగు శ్రీనివాస్ కుమార్ గౌడ్, ధర్మారెడ్డి, మహేందర్, రాజిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ప్రవీణ్ పిడుగు, దేవరాజ్ కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేశారు.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ

బీబీపేట్ ఏప్రిల్ 06 ( జన సంఘర్షణ )



బీబీపేట్ మండలం తుజాల్‌పూర్ గ్రామంలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరించిన పార్టీ గ్రామ అధ్యక్షుడు బురెగారి స్వామి గౌడ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద పార్టీగా బిజెపి పార్టీ ఎదిగింది అని తెలంగాణలో 40 లక్షల పార్టీ సభ్యత్వ నమోదు చేసి దేశంలోనే ముందంజలో ఉన్నామని, పార్టీకి కార్యకర్తలే వెన్నుముకని, యువత రాజకీయాల్లోకి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏడవ వార్డు మెంబర్ ఇటికల సూర్యం, దేవరాజు గౌడ్, మెట్టు రవీందర్, తలారి విజయ్, పులి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మరక్షణే శ్వాసగా.. సేవా పథంలో యువనేత నరసింహారెడ్డి!

❑ పదవి కోసం కాదు.. పరహితం కోసం :



ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)

భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 18వ వార్డులో ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు నరసింహారెడ్డి, రాజకీయ హంగులకు పోకుండా తన నివాసంపై మాతృమూర్తి సమక్షంలో పార్టీ జెండాను ఎగురవేసి మాతృభూమి పట్ల తన భక్తిని చాటుకున్నారు. హిందూ ధర్మం బోధించిన 'జీవ కారుణ్యం' అనే సూత్రాన్ని నరసింహారెడ్డి కేవలం మాటల్లోనే కాకుండా చేతల్లో చూపిస్తూ అందరినీ ఆలోచింపజేస్తున్నారు. అడవిలో దాహంతో అలమటించే పక్షుల కోసం నీటి తొట్టెలు నిర్మించడం, రోడ్డు ప్రమాదాల్లో మరణించిన గోవులు, కోతులు వంటి మూగజీవాలకు స్వయంగా అంతిమ సంస్కారాలు నిర్వహించడం ఆయనలోని ధర్మనిష్ఠకు నిదర్శనం. పార్టీ ఇచ్చే ఏ కార్యక్రమాన్నైనా తన భుజానికెత్తుకుని ముందుండి నడిపించే నరసింహారెడ్డి, "సమాజ సేవలో భాగస్వామ్యం కావడమే అసలైన హిందూత్వం" అని చాటిచెబుతున్నారు. తన వద్ద ఉన్న వనరులతోనే మూగజీవాలకు రక్షణగా నిలుస్తూ, యువతకు ఒక ఆదర్శప్రాయమైన మార్గాన్ని చూపిస్తున్నారు. రాజకీయాల కన్నా సేవా దృక్పథమే మిన్న అని ఆయన చేస్తున్న కృషిని స్థానికులు ప్రత్యేకంగా అభినందిస్తున్నారు.

# ధనియాలపాడు పంచాయతీ అభివృద్ధిలో దూసుకుపోతోంది



ఇల్లందు ప్రతినిధి (జన సంఘర్షణ )

ధనియాలపాడు గ్రామ పంచాయతీ తక్కువ కాలంలోనే అభివృద్ధి పనులతో ముందంజలో నిలుస్తోంది. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేసిన మూడు నెలల వ్యవధిలోనే గ్రామంలో గణనీయమైన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం విశేషంగా నిలిచింది. ఇప్పటికే గ్రామ పంచాయతీ పరిధిలో సుమారు 60 నుంచి 70 లక్షల రూపాయల విలువైన పనులు పూర్తయ్యాయి. మరికొన్ని 20 నుంచి 30 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, గ్రావెల్ రోడ్లు, డ్రైనేజీ కాల్వల నిర్మాణ పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. గ్రామ పారిశుధ్య పరిరక్షణలో కూడా ధనియాలపాడు ముందంజలో ఉండడం గమనార్హం. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ ఆంగోత్ ఆంజనేయులు నాయక్ మాట్లాడుతూ.. "మూడునెలల్లోనే కోటి రూపాయల అభివృద్ధి పనులు గ్రామానికి రావడం సర్పంచ్ సనప సావిత్రి కృషి ఫలితం" అని తెలిపారు. రాజకీయ భేదాలు లేకుండా అందరినీ కలుపుకొని గ్రామ అభివృద్ధి కోసం సర్పంచ్ కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. గ్రామ ప్రజల తరఫున, వార్డు సభ్యుల తరఫున సర్పంచ్ సావిత్రికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఐక్యంగా ముందుకు సాగుతూ గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను పరిశీలించిన గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్



హైదరాబాద్ సిటీబ్యూరో / ఏప్రిల్ 6(జనసంఘర్షణ )
గాంధీనగర్ డివిజన్, చిక్కడ పల్లిలోని పెండగంటి లా కాలేజీ వద్ద జిఎచ్ఎంసి కార్పొరేటర్ నిధులు 1 కోటి భాగంగా రూ:12 లక్షలతో గతంలో ప్రారంభించిన నూతన సిసి రోడ్డు నిర్మాణం పనులను సోమవారం గాంధీనగర్ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఎ.పావని వినయ్ కుమార్ పరిశీలించారు. ఇదే దారిలో ఆంధ్ర విద్యాలయ పాఠశాల పెండగంటి లా కాలేజీ వున్నందున ట్రాఫిక్ అధికంగా వుండే కారణంగా, రోడ్డు నిర్మాణం పనులను త్వరగతిన పూర్తి చేసి విద్యార్థులకు, స్థానికులకు రాక పోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రజలకు అందుబాటులోకి తేవాలని ఇంజనీరింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ మహేష్, కాంట్రాక్టర్ లకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి సికింద్రాబాద్ పార్లమెంట్ జాయింట్ కన్వీనర్ ఎ.వినయ్ కుమార్, బిజెపి డివిజన్ అధ్యక్షుడు వి.నవీన్ కుమార్, సీనియర్ నాయకులు రత్న సాయి చంద్, శ్రీకాంత్, పీ.నర్సింగ్ రావు, ఎం.ఉమేష్, ఆనంద్ రావు, సత్యేందర్, నీరజ్, సాయి గౌడ్, శశి కాంత్ స్థానికులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో రైతుల సమస్యలకు పరిష్కార దిశగా అడుగులు

◆ సర్పంచ్ చొరవ ఫలితం

ఖమ్మం, కారేపల్లి, ఏప్రిల్ 6 (జన సంఘర్షణ):
సింగరేణి మండల ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ చొరవతో రైతుల కీలక సమస్యలు అధికారుల దృష్టికి చేరాయి. మడంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్వోఎఫ్ఆర్ రైతుల భూముల్లో 11 కేవీ విద్యుత్ తీగల ఏర్పాటు విషయంలో ఫారెస్ట్ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్న అంశాన్ని సర్పంచ్ ఎమ్మార్వోకు వివరంగా తెలియజేశారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను పరిగణలోకి తీసుకుని సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆయన కోరారు.దీనిపై స్పందించిన ఎమ్మార్వో, సంబంధిత ఫారెస్ట్ రేంజ్ అధికారిని సంప్రదించి వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఇక గాదెపాడు గ్రామంలో నివాస ప్రాంతానికి సమీపంగా ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలను పక్కకు మార్చాల్సిన అవసరాన్ని కూడా సర్పంచ్ ప్రస్తావించారు. ఈ అంశంపై విద్యుత్ శాఖ ఏఈకు సూచనలు ఇవ్వగా, ఉన్నతాధికారులతో చర్చించి వారం రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజల సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ, అధికారులతో సమన్వయం చేస్తూ పరిష్కార దిశగా కృషి చేస్తున్న సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ సేవలను గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## కల్దుర్కి గ్రామంలో ఘనంగా బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



బోధన్ ఏప్రిల్ 06..జన సంఘర్షణ
బోధన్ మండలం కల్దుర్కి గ్రామంలో భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు అత్యంత వైభవంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు సిర్ప సుదర్శన్, ప్రధాన కార్యదర్శి జంగం వెంకటేష్, ఉపాధ్యక్షులు సాయిలు బండారుపల్లి, భాస్కర్ రెడ్డి, నేలం శ్రీనివాస్, సిరిగిరి అశోక్, గంగా కిషన్, ఆలూరి అశోక్ పటేల్,చాందు, మహేష్ కులకర్ణి, సీనియర్ నాయకులు లక్ష్మీ రాజన్న, జ్యోతిశంకర్, వార్డ్ మెంబర్లు యోగిత, భావన, అనిత, రామ్, మహేష్‌లతో పాటు బూత్ అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బోధన్‌లో ఆటో బైక్ ఢీ...ఒకరికి తీవ్ర గాయాలు..

బోధన్ : ఏప్రిల్ 06 జన సంఘర్షణ



బోధన్ పట్టణంలోని పాండు ఫారం వద్ద సోమవారం ఆటో బైక్ ఢీకొన్న ఘటనలో పాండుఫారంకు చెందిన బోయి శాంతారాం తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు గమనించి బోధన్ 108కు సమాచారం అందించగా సకాలంలో అక్కడికి చేరుకున్న 108 సిబ్బంది ఈఎంటీ లక్ష్మణ్, పైలట్ కేశవ్ కుమార్ లు ప్రథమ చికిత్స చేసి బోధన్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉంధని నిజామాబాద్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. సకాలంలో స్పందించిన 108 సిబ్బందిని వైద్యులు కుటుంబసభ్యులు అభినందించారు.

## 47 భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం

బోధన్ : ఏప్రిల్ 06 జన సంఘర్షణ




బోధన్ పట్టణంలోని హరిజనవాడలోని సోమవారం ఉదయం 47 భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బోధన్ పట్టణంలోని 16 వ వార్డులో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మీర్జాపురం అరవింద్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు విష్ణు వర్ధన్, బాలరాజు, రవి, కార్తీక్, నాగరాజు, గజేందర్, పవన్ గణేష్ తడితరులు పాల్గొన్నారు.

# బాసర ఆలయ అభివృద్ధి పనులకు సీఎం రేవంత్ రెడ్డి శ్రీకారం

◆ బాసర సరస్వతి ఆలయంలో సీఎం రేవంత్ రెడ్డి మనవడికి అక్షరాభ్యాసం!

బాసర : ఏప్రిల్ 06 జన సంఘర్షణ
దక్షిణ భారతదేశంలోనే ఉన్న ఏకైక సరస్వతి అమ్మ వారి పుణ్యక్షేత్రం బాసర ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సోమవారం శ్రీకారం చుట్టారు. ఈ మేరకు రూ"225 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకు స్థాపన చేశారు. ప్రస్తుతం 20 వేల చదరపు అడు గుల విస్తీర్ణంలో ఉన్న బా సర ఆలయాన్ని సుమారు 60 వేల చదరపు అడుగుల మేర విస్తరించనున్నారు. కొత్త ఆలయ శిఖరాలు మండపాలు మాఢ వీధులు ఇతర అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. పారతో మట్టి తవ్వి సీఎం చేతుల మీదుగా పనులు ప్రారంభించారు. వచ్చే ఏడాది పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి కావాలని ఈ సందర్భంగా ఆయన అధికారులను ఆదేశించారు. ఈ నేపథ్యంలోనే ఆయన కుటుంబంతో కలిసి బాసరలోని శ్రీజ్ఞాన సరస్వతీ దేవి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు సీఎంకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సీఎం దంప తులు తమ మనవడు రియాన్ష్?కు అక్షరాభ్యాసం చేయించారు. తరువాత బాసర ఆలయ విస్తరణ అభివృద్ధి పనులకు భూమి పూజ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.బాసరలోని జ్ఞాన సరస్వతి దేవాలయ విస్తరణ పనులను చేసేందుకు అధికారులు మాస్టర్‌ప్లాన్ రూపొందించారు. ఈ ప్లాన్‌లో ఆలయ పునరాభివృద్ధి నమూనాలోని ఒక భాగాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదివారమే విడుదల చేసింది. తెలంగాణ నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతీ ఆలయ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ప్రభుత్వ ముఖ్య సలహాదారు ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మంత్రులు కొండా సురేఖ, జూపల్లి కృష్ణారావు తదితరులతో కలిసి ముఖ్యమంత్రి భూమి పూజ నిర్వహించారు. దక్షిణ భారతదేశంలోని ఏకైక శ్రీ జ్ఞాన సరస్వతీ క్షేత్రాన్ని పునరుద్ధరించి, తద్వారా భక్తులకు మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించడానికి రూ. 225 కోట్లతో పునర్నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి కుటుంబ సమేతంగా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు ఎంపీలు జి. నగేష్, వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్సీలు బి. మహేష్ కుమార్ గౌడ్, దండే విఠల్, సి.





అంజిరెడ్డి, ఎమ్మెల్యేలు ఎ. మహేశ్వర్ రెడ్డి, రామారావు పటేల్, వెడ్మ బొజ్జు, ఇతర ప్రజాప్రతినిధులు, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా బీజేపీ ఆవిర్భావ వేడుకలు

◆ 'రెండే సీట్లతో మొదలై.. లోకాన్నే ఏలే స్థాయికి!'



ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)
భారతీయ జనతా పార్టీ 47వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని 14వ వార్డులో పండుగ వాతావరణం నెలకొంది. స్థానిక నాయకులు బబ్లూ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మావునూరి మాధవ్ పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికార ప్రతినిధి దోమల మహేశ్వర్ చేసిన ప్రసంగం ప్రతి ఒక్కరినీ ఆలోచింపజేసింది. 1980 ఏప్రిల్ 6న కేవలం ఇద్దరంటే ఇద్దరు ఎంపీలతో మొదలైన బీజేపీ ప్రస్థానం, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదగడం వెనుక సామాన్య కార్యకర్తల అలుపెరుగని పోరాటం ఉందని ఆయన గుర్తుచేశారు. 'అందరి సౌభాగ్యం – అందరి వికాసం' (సబ్ కా సాత్ – సబ్ కా వికాస్) నినాదంతో నేడు దేశవ్యాప్తంగా 19 రాష్ట్రాల్లో అధికారంలో ఉంటూ ప్రజా రంజక పాలన సాగిస్తున్నామని, ఇదే స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో తెలంగాణలోనూ కాషాయ జెండా ఎగరవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపి కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి బానోత్ రమేష్ మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్న ఈ కార్యక్రమం, సామాన్య కార్యకర్తల్లో సైతం కొత్త ఉత్సాహాన్ని నింపింది. రాజకీయం అంటే కేవలం అధికారం కాదని, దేశ సేవ అని నిరూపిస్తున్న బీజేపీ ప్రస్థానం నేటి తరానికి ఆదర్శమని వక్తలు కొనియాడారు.

## అంబర్పేటలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు యువకులు అరెస్ట్....

హైదరాబాద్ సిటీబ్యూరో /ఏప్రిల్ 6( జనసంఘర్షణ )



హైదరాబాదులోని అంబర్పేట్ ప్రాంతంలో గంజాయి బాబులు పెరిగిపోతున్నారు. బాగ్ అంబర్పేట్ లోని శారద నగర్‌లో గంజాయి విక్రయిస్తున్న యువకులను టాస్క్ ఫోర్స్ పోలీసులు వలపన్ని పట్టుకున్నారు. వీరిని స్థానిక అంబర్పేట్ పోలీసులకు అప్పగించారు. రోజురోజుకి వీరి ఆగడాలు మితిమీరిపోతున్నాయి. అంబర్పేట్ లోని ఆలీ కెఫ్ చేరస్తానుశీడి పెద్ద రోడ్లో వెళ్లేదారిలో గంజాయి బాబులు అర్ధరాత్రి అయింది అంటే చాలు గంజాయి తాగిన మైకంలో రోడ్డుపైన వెళ్లే వారిని ఆడవారిని చిలిపి చేష్టలతో సతాయిస్తున్నారని స్థానికులు వాపోతున్నారు. వీరి ఆగడాలకు అంతులేకుండా పోతుందని స్థానిక బస్తి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. అర్ధరాత్రి 12 గంటల తర్వాత వీరు మోటార్ సైకిల్ పై తిరుగుతూ స్థానికులకు ఇబ్బంది కలిగించే విధంగా ప్రవర్తిస్తున్నారు. పోలీసులకు దొరకకుండా వీరు పారిపోయే ప్రయత్నంలో ప్రమాదాలు కూడా కొని తెచ్చుకున్న సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. స్థానిక ఎక్సైజ్ పోలీసు సిబ్బంది నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నట్టు పోకిరిలకు అడ్డు అదుపు లేకుండా పోతుందని స్థానిక బస్తి ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైనా పోలీసులు స్పందించి గంజాయి విక్రయిస్తున్న వారి పైన గంజాయి తాగుతున్న వారి పైన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# 'ప్రజా సమస్యలే పరమావధి.. దారికి అడ్డుగా ఉన్న నిచ్చెన తొలగింపు!'

◆ చైర్‌పర్సన్ కిరణ్ మిత్ర ఆదేశం

ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)
మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి చిన్న సమస్యను పరిష్కరించి ప్రజలకు సౌకర్యవంతమైన పాలన అందించడమే లక్ష్యమని ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్ మరోసారి నిరూపించారు. 1వ వార్డులోని మంచినీటి ట్యాంకు వద్ద ఉన్న ఇనుప నిచ్చెన స్థానిక ఇంటి యజమాని దారికి అడ్డుగా ఉందన్న ఫిర్యాదుపై ఆమె తక్షణమే స్పందించారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కౌన్సిలర్ ఎస్.కె సైదుమియాతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించిన చైర్‌పర్సన్, పరిస్థితిని స్వయంగా సమీక్షించారు. ఏళ్ల తరబడి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్న ఆ ఇనుప నిచ్చెనను వెంటనే వేరే చోటుకు మార్చాలని మున్సిపల్ డి.ఇ మురళిని ఆమె అక్కడికక్కడే ఆదేశించారు. ప్రజాప్రతినిధులు ప్రజల చెంతకు వచ్చి సమస్యలను గుర్తించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని, ఎమ్మెల్యే కనకయ్య మార్గదర్శకత్వంలో ఇల్లందు పట్టణాన్ని సమస్యల రహితంగా తీర్చిదిద్దుతామని ఆమె ధీమా వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని సూచించిన చైర్‌పర్సన్ తీరుపై వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ



కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చనమల రామకృష్ణ, ఫయాజ్ తదితరులు పాల్గొని పనుల పర్యవేక్షణలో భాగస్వాములయ్యారు.

# 'పదవి అంటే బాధ్యత.. ప్రజా సేవలో కొత్త అధ్యాయం!'

◆ చైర్మన్ వీరబాబుకు ఘన సన్మానం

భద్రాచలం ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)
పదవులు అధికారం కోసం కాదు, ప్రజా సేవకు అంకితమవ్వడానికేనని చాటిచెబుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబును భద్రాచలం కాంగ్రెస్ పార్టీ నేతలు ఘనంగా సన్మానించారు. భద్రాచలం టౌన్ అధ్యక్షులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మిత్రబృందం వీరబాబును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ.. ఆ భద్రాద్రి రాముని ఆశీస్సులతో, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరి దిశానిర్దేశంలో వీరబాబు జిల్లా గ్రంథాలయాల అభివృద్ధికి మరింత కృషి చేయాలని ఆకాంక్షించారు. అక్షర జ్ఞానాన్ని పంచే గ్రంథాలయాల చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన వీరబాబు, యువతకు విద్యావకాశాలు మెరుగుపరిచేలా ప్రజలకు మరింత చేరువవ్వాలని కోరారు. రాజకీయ అనుబంధాల కన్నా ప్రజా ప్రయోజనాలే మిన్న అని, నిరంతరం ప్రజల పక్షాన నిలిచే నాయకులకే భవిష్యత్తు ఉంటుందని ఈ ఆత్మీయ సన్మానం సామాన్య కార్యకర్తల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వీరబాబుకు తమ సంఘీభావాన్ని ప్రకటించారు.



# బంజారా ప్రముఖులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత భేటీ

◆ **కొత్త రాజకీయ ఏర్పాటుపై సమాలోచనలు**

జన సంఘర్షణ డెస్క్ ఏప్రిల్ 06

తెలంగాణలో బంజారా సమాజం కోసం ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాలని ఆరా తీసిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు. రిటైర్డ్ అడిషనల్ డీజీ డీటీ నాయక్ సహా పలువురు బంజారా ప్రముఖులతో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సోమవారం భేటీ అయ్యారు. హైదరాబాద్ లోని డీటీ నాయక్ నివాసానికి వెళ్లి కవిత మర్యాదపూర్వకంగా ఆయనతో పాటు పలువురు బంజారా ప్రముఖులతో సమావేశమయ్యారు. ఈనెల 25న కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేయబోతున్న నేపథ్యంలో బంజారా సమాజం కోసం ఏం చేయాలనే అంశాలపై వారితో కవిత చర్చించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ చరిత్రలోనే బంజారాలకు మంత్రివర్గంలో ప్రాతినిధ్యం లేకపోవడం ఇదే మొదటిసారి అని.. తాము ఏర్పాటు చేయబోయే పార్టీలకు బంజారా సమాజానికి సముచిత అవకాశాలు ఇస్తామని కవిత హామీ ఇచ్చారు. బంజారా ప్రముఖులు తాము ఏర్పాటు చేయబోయే రాజకీయ పార్టీకి సలహాలు, సూచనలు అందజేయాలని కోరారు.. ప్రత్యక్ష రాజకీయాల్లో ప్రవేశించాలనుకునే వారికి తాము ఏర్పాటు చేయబోయే పార్టీలోకి స్వాగతం పలుకుతున్నామని తెలిపారు. సమావేశంలో బంజారా ప్రముఖులు, ట్రైబల్ వెల్ఫేర్ మాజీ కమిషనర్, రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి లక్ష్మణ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ రాష్ట్ర అధ్యక్షుడు మోహన్ సింగ్ నాయక్, కమర్షియల్ ట్యాక్స్ డిప్యూటీ కమిషనర్ భీమ్లా నాయక్, బస్కీ నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ ప్రధాన కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి హరి నాయక్, ట్రైబల్ ఎలక్ట్రిసిటీ బోర్డు అధ్యక్షుడు నారాయణ, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ మీడియా సెక్రటరీ భీముడు నాయక్, ఎలక్ట్రిసిటీ డీఈఈ బాలాజీ నాయక్, తెలంగాణ జాగృతి వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్. రూప్ సింగ్ నాయక్, జాగృతి నాయకులు మోహన్ నాయక్, కళ్యాణ్ నాయక్, సక్రు నాయక్, రవి రాథోడ్, శివ నాయక్, రాంజీ నాయక్, మహేందర్ నాయక్, మానుకోట కళ్యాణ్ నాయక్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.



# 'అపర భగీరథుడి అన్నదాన యజ్ఞానికి 40 ఏళ్లు'..

◆ **ఎన్టీఆర్ సంకల్పాన్ని స్మరించుకున్న ముద్రగడ వంశీ!**

ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)




కలియుగ దైవం వేంకటేశ్వరుని దర్శించుకునే భక్తుల ఆకలి తీర్చేందుకు నాడు విశ్వవిఖ్యాత నటసార్వభౌమ, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ప్రారంభించిన 'నిత్య అన్నదాన పథకం' 40 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఇల్లందు టీడీపీ నియోజకవర్గ కో-ఆర్డినేటర్ ముద్రగడ వంశీ ఆనాటి మధుర స్మృతులను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తరిగొండ వెంగమాంబ నాటి అన్నదాన సంప్రదాయాన్ని పునరుద్ధరించాలని సంకల్పించిన అపర భగీరథుడు అన్న అని కొనియాడారు. 1985 ఏప్రిల్ 6న కేవలం రెండు వేల మందితో ప్రారంభమైన ఈ ప్రస్థానం, నేడు రోజుకు లక్షలాది మంది భక్తుల ఆకలి తీర్చే స్థాయికి చేరడం వెనుక అన్న దూరదృష్టి ఉందని వంశీ పేర్కొన్నారు. నాడు ఆయన పిలుపుతో మద్రాసు దాతలు ఎల్.వి. రామయ్య, మాన్ సింగ్ చారిటీస్ వంటి వారు ముందుకు రావడం వల్ల నేడు ఈ ట్రస్ట్ మూలనిధి 2,200 కోట్లకు చేరిందని వివరించారు. నేడు తిరుమలలో ఒక్క రోజు అన్నప్రసాదానికి 44 లక్షల రూపాయలు ఖర్చవుతుందంటే, ఆనాడు అన్నగారు వేసిన పునాది ఎంత బలమైనదో అర్థం చేసుకోవచ్చని, పేదవాడి ఆకలి తెలిసిన నాయకుడిగా ఎన్టీఆర్ చరిత్రలో నిలిచిపోతారని ముద్రగడ వంశీ ఈ సందర్భంగా ఆవేదనతో కూడిన గర్వాన్ని వ్యక్తం చేశారు.

# అదిలాబాద్ జిల్లాలో పెద్ద ఎత్తున చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన సీఎం

అదిలాబాద్ /ఏప్రిల్ 6/(జనసంఘర్షణ)

'ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక' కార్యక్రమాల్లో భాగంగా ఆదిలాబాద్ జిల్లాలో పెద్దఎత్తున చేపట్టబోయే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. బజార్‌హత్నూర్ మండలం పిప్రి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రజాప్రతినిధుల సమక్షంలో శంకుస్థాపనలు చేశారు. శంకుస్థాపన చేసిన పనుల వివరాలు: బోథ్ నియోజకవర్గం అడేగామా గ్రామంలో రూ 200 కోట్ల అంచనా వ్యయం యంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం సిర్గాపూర్ గ్రామంలో రూ200 కోట్లు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ నిర్మాణం. బోథ్ మండలం పొచ్చెర గ్రామంలో రూ 45.15 కోట్ల అంచనా వ్యయం. అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం. శ్రీ నాగోబా దేవస్థానం అభివృద్ధి ఒ సుందరీకరణ ప్రాజెక్టుకు శంకుస్థాపన రూ 20.10 కోట్ల అంచనా వ్యయం. ఆదిలాబాద్ నియోజకవర్గంలో 20 కోట్ల అంచనా వ్యయం) తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాల జూనియర్ కళాశాల (బాలికలు) భవనం. ఆదిలాబాద్ జిల్లా సిరికొండ మండలం కొండాపూర్ గ్రామంలో రూ,13.46 కోట్ల అంచనా వ్యయం నూతనంగా నిర్మించిన వంతెన ప్రారంభోత్సవం. ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూర్‌లో ఐటీడీఏ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన రూ. 15.00 కోట్లు బోథ్ నియోజకవర్గం రూ 30.00 కోట్ల అంచనా వ్యయం ఇచ్చోడ రోడ్డు నుండి డెడ్రా గ్రామం రోడ్డు నిర్మాణం. ఆదిలాబాద్ నియోజకవర్గం జైనథ్‌లో రూ,20 కోట్లు మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల గురుకుల విద్యా పాఠశాల (బాలురు) భవనం.ఆదిలాబాద్ మున్సిపాలిటీలో రూ. 30 కోట్ల 38 వివిధ రకాల అభివృద్ధి పనులు. బోథ్ నియోజకవర్గం ధన్నూర్, కుప్టి, కుచ్లాపూర్‌లలో రూ, 8.99 కోట్ల అంచనా వ్యయంతో)ల 3 (33/11ఖ౦) విద్యుత్ ఉపకేంద్రాల నిర్మాణం. బోథ్ నియోజకవర్గంలో రూ, 50.70 కోట్ల అంచనాలతో పిప్రి ఎత్తిపోతల పథకం. బోథ్ నియోజకవర్గంలో రూ, 44.64 కోట్లు) తేజాపూర్ ఎత్తిపోతల పథకం. ఖానాపూర్ నియోజకవర్గం ఇంద్రవెల్లి మండలంలో రూ, 65.85 కోట్ల అంచనా వ్యయం ముత్నూర్ చిన్న లిఫ్ట్ ఇరిగేషన్ (త్రివేణి సంగం) పథకం. ఆదిలాబాద్ నియోజకవర్గంలో లాండసాంగి పంప్ హౌస్ దగ్గర రూ, 6.435 కోట్ల అంచనా చెక్ డ్యాం నిర్మాణం. ఖానాపూర్ నియోజకవర్గం సిరికొండ మండలంలో రూ, 31.52 కోట్ల అంచనా చిక్మన్ వాగు ప్రాజెక్ట్ నిర్మాణం. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కెరమెరి మండలం అమ్మనమడుగు వాగు ప్రాజెక్ట్ 11.76 కోట్ల అంచనాతోరిపేర్ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో తరుతరులు పాల్గొన్నారు.



# 35 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత





బోధన్ : ఏప్రిల్ 06 జన సంఘర్షణ

బోధన్ పట్టణంలోని ఏఆర్ గార్డెన్ దగ్గర సోమవారం ఉదయం 7 గంటల సమయంలో రెండు ఆటో ట్రాలీలలో 35 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ నిజామాబాద్ నుండీ అక్రమంగా తరలిస్తుండగా పట్టుకోనీ డిప్యూటీ తాసిల్దార్ హనుమాన్లుతో పంచనామ చేశారు. అనంతరం బోధన్ ఎస్‌హెచ్‌ఓ వెంకటనారాయణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇందిరమ్మ ఇళ్లతోనే పేదల సొంతింటి కల నెరవేరుతుంది


ఎల్లారెడ్డి, ఏప్రిల్ -4 (జన సంఘర్షణ )



పేదలకు ఇందిరమ్మ ఇల్లు నిర్మించి ఇవ్వడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ అన్నారు. సోమవారం నాడు ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని లింగారెడ్డిపేట్‌కు చెందిన కురుమ నాగమణి మల్లయ్య దంపతులకు ఇటీవల మంజూరైన ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి కావడంతో సోమవారం చైర్మన్ సమక్షంలో రిబ్బన్ కట్ చేసి గృహప్రవేశం చేశారన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం దాదాపు 10 ఏళ్లలో ఒక్క ఇల్లు కూడా లింగారెడ్డిపేటలో నిర్మించి ఇవ్వలేదని, అర్హులందరూ మదన్మోహన్రావు సహకారంతో సొంతింటి కలను నెరవేర్చుకుంటున్నారని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ సరైన ఇల్లు లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను అందించి సొంతింటి కలను సహకారం చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తిరుపతి, దశరథం, గఫర్, శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, సాయిరాం, రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# 'మద్యం' సామ్రాజ్యంలో నీతిమాలిన యుద్ధం బలి అవుతున్నది సామాన్యుడేనా?


ఇల్లందు ఏప్రిల్ 06 (జన సంఘర్షణ)




ఒకప్పుడు ఇల్లందు మద్యం లోకానికి తిరుగులేని చక్రవర్తిగా, 'లిక్కర్ డాన్'గా వెలుగొందిన బంగారు రాజు చుట్టూ ఇప్పుడు వివాదాల ముడి బిగుస్తోంది. ప్రస్తుతం ఇల్లందులో పాత పద్ధతిలో 'సిండికేట్' వ్యవస్థ లేకపోయినప్పటికీ, ఆ పాత అలవాట్లు, ఆధిపత్య పోరాటాలు మాత్రం ఇంకా నీడలా వెంటాడుతూనే ఉన్నాయి. తాజాగా తలెత్తిన ఆర్థిక విభేదాలు, భాగస్వాముల మధ్య వంచనలు కేవలం వ్యాపార గొడవలు మాత్రమే కావు.. ఇవి ఒక సామాజిక విపత్తుకు సంకేతాలు.

**నమ్మకమే పెట్టుబడి.. కానీ ఇక్కడ దగా!**

గతంలో మద్యం సిండికేట్‌ను తన కనుసన్నల్లో నడిపించి, వందల కోట్లతో ఆటలాడిన బంగారు రాజు, నేడు తనను నమ్మిన వారినే మోసం చేశారనే ఆరోపణలు రావడం శోచనీయం. తనను నమ్మి పెట్టుబడులు పెట్టిన భాగస్వాములకు వెన్నుపోటు పొడిచి, కోట్లాది రూపాయల లావాదేవీల్లో గోల్‌మాల్ చేశారన్న వార్తలు ఇల్లందులో కలకలం రేపుతున్నాయి. పోలీసుల 'కళ్లు' గప్పి ఆయన పరారీలో ఉండటం చూస్తుంటే, వ్యవస్థల్లో ఉన్న లొసుగులను ఆయన ఎంతలా వాడుకుంటున్నారో అర్థమవుతోంది.



**వ్యవస్థకు సవాల్: ప్రభుత్వ ఆదాయానికి గండి!**

వ్యక్తిగత కక్షల కోసం ఏకంగా నాలుగు మద్యం దుకాణాలకు తాళాలు వేయడం అంటే అది ముమ్మాటికీ అరాచకమే. దీనివల్ల ప్రభుత్వ ఖజానాకు రావాల్సిన ఆదాయానికి గండిపడుతోంది. ఎక్సైజ్ అధికారులు హెచ్చరిస్తున్నా, చట్టాలంటే భయం లేకుండా వ్యవహరిస్తున్న ఈ 'మద్యం మాఫియా' తీరుపై ఇప్పుడు సర్వత్రా నిరసన వ్యక్తమవుతోంది. ఒక వ్యక్తి తన స్వలాభం కోసం ప్రభుత్వ నిబంధనలను బేఖాతరు చేసే స్థాయికి ఎదిగారంటే, అది మన సమాజానికి ఎంత ప్రమాదకరమో ప్రతి ఒక్కరూ ఆలోచించాలి.

**ప్రజలు మేల్కోవాల్సిన సమయం ఆసన్నమైంది!**

ఈ కథనం ద్వారా మనం ఒక విషయాన్ని స్పష్టంగా గ్రహించాలి. ఈ 'లిక్కర్ డాన్లు' ఇంతలా తెగించడానికి కారణం ఎవరు?

మన బలహీనతే వారి బలం: మనం కష్టపడి సంపాదించిన సొమ్మును మద్యం కోసం ఖర్చు చేస్తూ, ఈ అక్రమార్కుల జేబులు నింపుతున్నాం. మన కుటుంబాలను రోడ్డున పడేసి, వారికి రాజ భోగాలు కల్పిస్తున్నాం.


నైతికత ఎక్కడ?: నమ్మిన వారిని వంచించే వ్యక్తిని, వ్యవస్థలను మోసం చేసే వ్యక్తిని సమాజం ఎందుకు ప్రశ్నించడం లేదు?

మార్పు రావాలి: మద్యం మత్తులో ఊగుతున్నంత కాలం ఇటువంటి బంగారు రాజులు పుట్టుకొస్తూనే ఉంటారు. ప్రజలు చైతన్యవంతులై, ఇటువంటి అక్రమ వ్యాపారాలను, మోసపూరిత వ్యక్తులను బహిష్కరించినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుంది.

**ఇల్లందు భవిష్యత్తు ఎటువైపు?**

ఈ దుకాణాల మూత, ఈ పోలీసుల వేట.. ఇవన్నీ రేపు సద్దుమణగవచ్చు. కానీ, ఈ అక్రమ మద్యం వ్యాపారం వల్ల పోతున్న ప్రాణాలు, కూలిపోతున్న కుటుంబాల మాటేమిటి? ఇకనైనా ఇల్లందు ప్రజలు, యువత ఆలోచించాలి. అక్రమ సంపాదనకు, వ్యసనాలకు దూరంగా ఉండి, ఒక ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించుకోవాలి. బాధ్యత గల అధికారులు కూడా ఈ 'లిక్కర్ డాన్' ఆటలకు అడ్డుకట్ట వేసి, చట్టం అందరికీ ఒక్కటేనని నిరూపించాల్సిన అవసరం ఉంది.

# బిజెపి ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



ముధోల, మార్చ్ 6 (జన సంఘర్షణ)

ఏప్రిల్ 6న ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీ..,దేశమే ప్రథమం' అనే బలమైన సంకల్పంతో పనిచేసే కార్యకర్తలు కలిగిన భారతీయ జనతా పార్టీ 47వ వసంతంలోకి అడుగుపెడుతున్న పర్వదినం సందర్భంగా.. పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పార్టీ అధిష్టానం పిలుపు మేరకు ప్రతి కార్యకర్త తమ ఇంటిపై జెండా ఎగరేయాలనే కార్యక్రమంలో భాగంగా, ఈ రోజు నా నివాసం జిన్నింగ్ ఫాక్టరీ నందు భైంసా బూత్ నెం. 131 వద్ద రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీంద్రనాథ్ పాండే, లక్ష్మీపురం నారాయణ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గాలి రవి, జిల్లా సెక్రటరీ తాడేవార్ సాయినాథ్, మరియు భైంసా మున్సిపల్ కౌన్సిలర్ అమోల్, చింతపండు మహేష్, శ్రీకాంత్, అల్లం దిలీప్, సుభాష్, నాయకులు, మాజీ జెడ్పిటిసి రమేష్ , మాజీ ఎంపీపీ జివి రమణారావు, వెంగల్ రావు, సతీష్ రెడ్డి, కార్తీక్, గంగయ్య, కార్యకర్తలతో కలిసి పార్టీ పతాకాన్ని సగర్వంగా ఆవిష్కరించాను. మాతృభూమి సేవ, సమర్పణ భావమే మా పార్టీ సిద్ధాంతం. 'అంత్యోదయ' లక్ష్యంగా.. 'సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్, సబ్‌కా విశ్వాస్, సబ్‌కా ప్రయాస్' స్ఫూర్తితో 'వికసిత్ భారత్' సాధనకై మా ఈ ప్రయాణం ఇలాగే అప్రతిహతంగా కొనసాగుతుంది.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
07 ఏప్రిల్ 2026

# మాజీ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,సెక్రటరీలతో సమీక్ష సమావేశం

◆ **నిర్వహించిన కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు.**

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):

కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సోమవారం రోజు క్యాంపు కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గం మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు,సెక్రటరీలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో ముందుకు వెళుతూ ఇబ్బందులు పాలు చేస్తుందని.. ప్రధానంగా ప్రజలు దోమలు, మంచినీరు అస్తవ్యస్త రోడ్లతో ఇబ్బందులు పాలవుతున్నారని, దోమల బెడద పెరిగిపోయి ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ సమస్యలకు సంబంధించి ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని అన్నారు.. వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత అధికారులకు ఆ సమస్యను తెలియపరిచి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే ఏమైనా ఇబ్బంది ఉన్నాయెడల తనను సంప్రదించాలని తెలిపారు. గత పది ఏళ్ల కాలంలో కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేసుకున్నామని, జరిగిన అభివృద్ధి పనులను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నియోజకవర్గంలోని పార్కులు ఓపెన్ జిమ్ము అస్తవ్యస్తంగా తయారయ్యాయని, పార్కుల్లో కనీసం మౌలిక సదుపాయాలు లేవని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. అందుకని ప్రజల్లో తిరుగుతూ వారి సమస్యలను



పరిష్కరించే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వంతో పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, సెక్రటరీలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి

◆ **కూలిన కాంపౌండ్, కిచెన్ గదిని పునర్నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం...**
◆ **గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని కేశవ్ నగర్‌లో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన దురదృష్టకర సంఘటనపై మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి తక్షణ స్పందన వ్యక్తం చేశారు. సమీపంలో జరుగుతున్న నిర్మాణ పనుల కారణంగా సెల్లార్ తవ్వకాల నుంచి తీసిన మట్టిని స్కూల్ ప్రహరీ గోడకు ఆనించి వేయడం వల్ల గోడ కూలిపోవడంతో పాటు కిచెన్ గది కూడా తీవ్రంగా దెబ్బతింది. ఈ విషయం తెలుసుకున్న వెంటనే సంఘటనా స్థలానికి చేరుకున్న గంగాధర్ రెడ్డి పరిస్థితిని సమీక్షించి, సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులు, అధికారులతో చర్చలు జరిపారు. పాఠశాల విద్యార్థుల



భద్రతను దృష్టిలో ఉంచుకుని తక్షణమే తాత్కాలిక రక్షణ చర్యలు చేపట్టాలని, అలాగే కూలిన ప్రహరీ గోడ మరియు కిచెన్ గదిని నాణ్యమైన ప్రమాణాలతో పునర్నిర్మించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అదనంగా, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా నిర్మాణ సంస్థలపై కఠిన నిబంధనలు అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల పరిసరాల్లో భద్రతా చర్యలు బలోపేతం చేయడం, విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణ చర్యలు చేపట్టడం ముఖ్యమని పేర్కొన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరచడం, శుభ్రత, భద్రత, తాగునీటి సదుపాయాలు, తరగతి గదుల మరమ్మతులు వంటి అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారిస్తామని తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా ప్రభుత్వ పాఠశాలలను మరింత బలపరచడం తమ బాధ్యతగా భావిస్తున్నామని గంగాధర్ రెడ్డి స్పష్టం చేశారు. స్థానిక ప్రజలు, తల్లిదండ్రులు గంగాధర్ రెడ్డి తక్షణ స్పందనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ,పాఠశాల అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేశవ నగర్ ప్రధానోపాధ్యాయురాలు సునీత, స్థానిక నేతలు, కేశవ నగర్ వాసులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలోకి ఉజ్వల రెడ్డికి కండువా కప్పి ఆహ్వానించిన ఇంచార్జ్ మాధవరం కాంతారావు

హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):

బిజెపి సిద్ధాంతాలు, అభివృద్ధి లక్ష్యాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని భారతీయ జనతా పార్టీ కూకట్పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు అన్నారు. సోమవారం రోజు కూకట్పల్లి అసెంబ్లీ పరిధిలోని బాలాజీ నగర్ 115 డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాలాజీ నగర్ కాలనీకి చెందిన ఉజ్వల రెడ్డి యువత, మహిళలతో కలిపి సుమారు యాభై మందితో బిజెపి చేరిక సందర్భంగా వారికి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం కాంతారావు మాట్లాడుతూ పోలింగ్ బూత్ స్థాయిలో బిజెపి బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధి కోసం బిజెపి కట్టుబడి పనిచేస్తుంది. పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి గెలుపు కోసం కృషి చేయాలని ఈ సందర్భంగా పార్టీ శ్రేణులకు కాంతారావు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్యారావు, బిజెపి నాయకులు సోమశేఖర్, అనీల్, సాయినాథ్, వినోద్, రాము, వేణు, వచన్, సంతోష్, సత్యనారాయణ, మురళీ కృష్ణ, శీను, బాల నారాయణ, వెంకటరమణ, అర్జున్, సూరి బాబు,



ప్రేమ్, వరలక్ష్మి, లహరి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సేవే నా జీవిత లక్ష్యం

◆ **డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు**
◆ **మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్.**

హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):

శేరిలింగంపల్లి డివిజన్, నెహ్రూనగర్, గోపినగర్ పరిసర ప్రాంత బస్తీలలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ స్థానిక నాయకులతో కలిసి పర్యటించి స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ.. కొన్ని చోట్ల ఎన్నో ఏళ్ల క్రితం వేసిన ఓపెన్ నాలాలను తొలగించి వాటి స్థానంలో ఆర్ సీసీ పైప్ లైన్ వేసి డ్రైనేజీ వ్యవస్థను క్రమబద్ధీకరిస్తూ.. శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేస్తూ.. ప్రజలకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ చర్యలు వర్షపు నీటి నిల్వ మరియు మురుగునీటి పారదుల సమస్యలను పరిష్కరించడంలో సహాయపడతాయని స్థానికవాసులు సహకరించాలని సూచించారు. డివిజన్ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తామని తెలిపారు. ఏ సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తూ ప్రజలను తప్పు తోవ పట్టిస్తున్న బీఆర్ఎస్ నాయకులు తమ స్వార్థ రాజకీయా ప్రయోజనాల కోసం ప్రజలను మభ్యపెడుతూ ఆటంకాలు కలిగించడం సిగ్గు చేటు అని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉండి పనులను త్వరితగతిన పూర్తి చేయిస్తామని అన్నారు. ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామని స్థానికులకు హామీ ఇచ్చారు. అనంతరం డివిజన్ లోని పేద ప్రజలు దరఖాస్తు



చేసుకున్న రేషన్ కార్డుల మంజూరు కొరకు సంబంధిత డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై ఆఫీసర్ తో ఫోన్లో మాట్లాడి తక్షణమే అర్హులైన పేద ప్రజలకు రేషన్ కార్డులను మంజూరు చేయమని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ రాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ రాజేశ్వరమ్మ, సీనియర్ నాయకులు యాదా గౌడ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, కొయ్యడ లక్ష్మణ్ యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి, నర్సింహా, ఎల్లదాస్, బాపునగర్ హనుమాన్ యూత్ ప్రెసిడెంట్ రాజ్ కుమార్, మహేందర్ సింగ్, రంజిత్, గోపినగర్ అంబేద్కర్ భవన్ ప్రెసిడెంట్ రమేష్, నరసింహ, శ్రీనివాస్, శేరిలింగంపల్లి నాయీబ్రాహ్మణ ప్రెసిడెంట్ సాయన్న, మంగలి రవి, పరశురామ్, శేఖర్, రాంచందర్, వెంకటయ్య, మల్లేష్, దినేష్, సమీర్, సాయి, షైబాజ్, ఉమా, సలీం, చందు, బాలరాజ్, బిక్షపతి, బబ్లు, రేణు, సజ్జన్ సింగ్, సాయికిరణ్, భరత్ గౌడ్, రేవంత్ మహిళలు ముంతాజ్ బేగం, గిరిజ, స్వరూప, మంజుల, వాణి, అనుపమ, బండెల్లి, వహ్మద, సహదేవ్ స్థానికవాసులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నపిల్లలకు, యువతకు మత్తు పదార్థాలు అమ్మరాదు

◆ **కోటగిరి ఎస్సై సునీల్**

కోటగిరి/ ఏప్రిల్ 6/(జన సంఘర్షణ)




నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని 99 రోజుల ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఉమ్మడి మండలాలు పోతంగల్ కోటగిరి గ్రామాలలో ప్రతి షాపు నందు తనిఖీ చేసి చిన్నపిల్లలకు, 21 ఏళ్లలోపు ఉన్న యువతకు గుట్కా సిగరెట్ బీడీ మా దగ్గర ద్రవ్యాలు అమ్మిన వారిపై చట్టరిత్యా కఠిన చర్యలు తీసుకోబడునని దుకాణ యజమానులకు సూచించారు. దుకాణ యజమానులకు విక్రయించవద్దని వారికి సూచించి ప్రతి షాప్ వద్ద ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోటగిరి కానిస్టేబుల్ సంతోష్ అలీ పోలీస్ సిబ్బంది దుకాణ యజమానుదారులు తదితరులున్నారు.

## నూతనంగా వచ్చిన ఎమ్మార్వోని సన్మానించిన పోతంగల్ ప్రెస్ క్లబ్

పోత్తంగల్/ఏప్రిల్ 6/(జన సంఘర్షణ)



పోతంగల్ మండలం నూతన ఎమ్మార్వోకి పొతంగల్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు అర్జున్, ప్రధాన కార్యదర్శి, సురేష్, క్లబ్ సభ్యులు, లక్ష్మణ్, యాదవరావు తదితరులు. పాల్గొన్నారు.

## సిఆర్పిఎఫ్ సబ్ ఇన్స్పెక్టర్ గోపిరెడ్డి హేమంత్ రైలు ప్రమాదంలో మృతి

◆ **మృతుడు ఏలూరు చెందినవాడిగా గుర్తింపు**

తెలంగాణ /ఏప్రిల్ 6/(జన సంఘర్షణ)



ఎన్నికల విధుల నిమిత్తం పశ్చిమ బెంగాల్ వెళుతుండగా, ఏలూరుకు చెందిన సీఆర్పీఎఫ్ సబ్-ఇన్‌స్పెక్టర్ గోపీరెడ్డి హేమంత్ రైలు ప్రమాదంలో మృతి చెందారు. బాధితుడు ఏలూరుకు చెందిన సీఆర్పీఎఫ్ సబ్ ఇన్‌స్పెక్టర్ గోపిరెడ్డి హేమంత్. సంఘటన ఢిల్లీ నుంచి పశ్చిమ బెంగాల్‌కు ప్రయాణిస్తుండగా రైలు నుంచి పడిపోయాడు.అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో సోమవారం ఏలూరులో జరగనున్నాయి.

## ఎస్ కెడికె యువసేన చలివేంద్రం, మజ్జిగ పంపిణీ కార్యక్రమం




హైదరాబాద్, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):

కూకట్పల్లి నియోజకవర్గం కేపీహెబ్బీ టెంపుల్ బస్ స్టాప్ దగ్గర సోమవారం రోజు ఎస్ కెడికె యువసేన చలివేంద్రం కాంగ్రెస్ పార్టీ నాయకులు మోటేపల్లి రంగ మోహన్ వారి సౌజన్యంతో మజ్జిగ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రంగ మోహన్ సమాజ సేవ ప్రజలకు దగ్గరయ్యే ఓ మార్గం మాత్రమే కాదని,ఎండ తీవ్రత దృష్ట్యా బాటసారులెందరికో ఉపశమనం కల్గించిన తృప్తి మిగులుతుందని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్ పిడికిటి గోపాల్ చౌదరి, తుమ్మల మోహన్ కుమార్, వెంకట్, వీరబాబు,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

ఎల్లారెడ్డి, ఏప్రిల్- 6 (జన సంఘర్షణ)



ఎల్లారెడ్డి పురపాలక సంఘ పరిధిలోని 11వ వార్డు ఎస్సీ కాలనీకి చెందిన బుజ్జిగారి మమతకు సీఎంఆర్ఎఫ్ చెక్కును సోమవారం మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మమత అనారోగ్యానికి గురి కావడంతో మెరుగైన చికిత్స చేయించడానికి వైద్య ఖర్చులు భరించే స్తోమత లేకపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సీఎంఆర్ఎఫ్ మంజూరు చేయించారన్నారు. అనారోగ్యానికి గురై ఆర్థిక స్తోమత లేని అన్ని వర్గాల పేదలకు మదన్ మోహన్ రావు అండగా నిలుస్తూ సహకారం అందిస్తున్నారఅన్నారు. అనంతరం బాధ్యతలు ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకి,మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు దశరథం,తిరుపతి, గఫర్, శ్రీధర్,చంద్రయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రశాంత్ గౌడ్, విద్యాసాగర్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

జన సంఘర్షణ
మా లక్ష్యం సామాన్యుని పక్షం
తెలుగు దినపత్రిక
మంగళవారం
07 ఏప్రిల్ 2026

## కోటగిరి సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**కోటగిరి/ ఏప్రిల్ 6/(జన సంఘర్షణ)**

నిజామాబాద్ జిల్లా కోటగిరి మండల కేంద్రంలోని సహకార సంఘం ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ బర్ల మధుకర్ ఏఎంసీ చైర్మన్ గాయక్వాడ్ హనుమంతు ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తొందరపడి దళారులను నమ్మి ప్రైవేటు వ్యక్తులకు వరి ధాన్యాన్ని విక్రయించరాదని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలోని వరి ధాన్యాన్ని విక్రయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున మద్దతు ధర "ఏ" గ్రేడ్ రకం ధర కింటాకు 2389 రూపాయలు, "బి" గ్రేడ్ రకం ధర కింటాకు 2269 రూపాయలు ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు కోటగిరి తహశీల్దార్, కాంబ్లే, గంగాధర్, ఏఈఓ రేష్మ, ఏఎంసి వైస్ చైర్మన్ అనిల్ కులకర్ణి, కోటగిరి సర్పంచ్, బర్ల మధుకర్, మాజీ ఎంపీటీసీ, కొట్టం మనోహర్, సహకార సంఘం మాజీ అధ్యక్షులు సిద్దు, బిజెపి సీనియర్ నాయకులు పుల్లెల మోహన్ రావు, సహకార సంఘ మాజీ అధ్యక్షులు కూచి సిద్దు, కొయ్యగుర్ శ్రీనివాస్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ సేవలు పునరుద్ధరణ

**ఎల్లారెడ్డి, ఏప్రిల్ -6(జన సంఘర్షణ )**

ఎల్లారెడ్డి తపాలా కార్యాలయంలో ఆధార్ కేంద్ర సేవలు అందిస్తున్నారని కామారెడ్డి పోస్టల్ ఇన్స్పెక్టర్ సుజిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొన్ని నెలలుగా సాంకేతిక సమస్య తో ఆధార్ కేంద్రం సేవలు లేకపోవడంతో పని చేయలేదని, ఇక నుండి సమస్యలను అధిగమించి ఆధార్ నమోదు/మార్పు సేవలు అందుబాటులోకి తెచ్చామని తెలిపారు. కొత్త ఆధార్ నమోదు, వేలిముద్రల సేకరణ లేదా ఇతర వివరాల నవీకరణ కొరకు కావలసిన పత్రాలు తెస్తే సులువుగా లావాదేవీ పూర్తి చేసుకోవచ్చని సూచించారు. ఎల్లారెడ్డి ప్రజలు, చుట్టూ పక్కల గ్రామాల వారు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలు


**- శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించిన టిపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్.**



**హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):**

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం రోజు కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమం లో కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ టిపీసీసీ ఉపాధ్యక్షుడు,జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎల్వోసి అందజేత



**ఎల్లారెడ్డి, ఏప్రిల్- 6 (జన సంఘర్షణ)**

ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని తొమ్మిది వాడికి చెందిన మహమ్మద్ ఇమ్రాన్ కు యాక్సిడెంట్ కావడంతో మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ తరలించారు. వైద్యులు ఇమ్రాన్ కు అత్యవసర శస్త్ర చికిత్స అవసరమని వైద్యులు సూచించారు. సాధారణ కుటుంబానికి చెందిన ఇమ్రాన్ కుటుంబం ఇప్పటికే వైద్య ఖర్చులతో ఆర్థికంగా చితికిపోయిందని తీవ్ర ఆందోళన చెందారు. కౌన్సిలర్ గాదె తిరుపతి వెంటనే ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లి పరిస్థితి వివరించారు. వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా రెండు లక్షల 50 వేలు ఎల్ ఓ సి మంజూరు చేశారు. కౌన్సిలర్ గాదె తిరుపతి ఇమ్రాన్ పరిస్థితిపై వైద్యులతో చర్చించి మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

## సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలలో పాల్గొన్న టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం



**హైదరాబాద్, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):**

కండ్లకోయలోని నిమ్మల కన్వెన్షన్ లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన వేడుకలలో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పాల్గొని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. బి బ్లాక్ అధ్యక్ష్యులు తూము వేణు, బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష్యులు కృష్ణ రాజ్ పుత్, అల్లాపూర్ డివిజన్ అధ్యక్ష్యులు మొయినుద్దీన్, సోషల్ మీడియా సమన్వయకర్త గజానంద్ శేఖర్, సుంకన్న, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి బస్తి కాలనీలలో అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి

**- నానక్ రామ్ గుడాలో రూ 49.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులు**

**- పరిశీలించిన గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి.**



**హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):**

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోనీ నానక్ రామ్ గుడాలో రూ. 49.00 లక్షలతో నూతనంగా చేపడుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం రోజు కాలనీ వాసులతో కలిసి గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి పరిశీలించిన్నారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి డివిజన్ మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ సీసీ రోడ్ నిర్మాణ పనుల్లో నాణ్యతా విషయంలో ఎక్కడా కూడా రాజీ పడకుండా నాణ్యత ప్రమాణాలను పాటించే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల పర్యవేక్షణ ఉండాలని అదేవిధంగా రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ వీలైనంత త్వరగా సీసీ రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని వారు సూచించారు. గచ్చిబౌలి డివిజన్ లో ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో కూడా మరిన్ని పనులు చేపట్టి కాలనీలలో మౌనిక వసతులు కల్పించి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. గచ్చిబౌలి డివిజన్ ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తన దృష్టికి తీసుకువచ్చిన వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రజలకు మేలైన మౌలిక వసతుల కల్పనకు పూర్తిగా కట్టుబడి ఉన్నామని తెలియజేశారు.అదేవిధంగా కాలనీ అభివృద్ధికి ఎల్లవేళలా వారి సహాయ సహకారాలు ఉంటాయని కాలనీ వాసులకు తెలపటం జరిగింది.ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి డివిజన్ అధ్యక్షులు శివ సింగ్,రంగారెడ్డి జిల్లా గిరిజన మోర్చా అధ్యక్షుడు హనుమంతు నాయక్, సీనియర్ నాయకులు మీన లాల్ సింగ్, బబ్లీ సింగ్, సుమన్,రమేష్, నరసింహ, దినేష్ యాదవ్, ఉమేష్, వెంకటేష్, శివ, నర్సింగ్ రావు,నానక్ రామ్ గుడా వాసులు,స్థానిక నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు, అభిమానులకు అందరికీ భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు




**హైదరాబాద్, శేరిలింగంపల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):**

భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్, హుడా కాలనీ, హఫీజ్ పేట్ గ్రామంలో బీజేపీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ హాజరైనారు. సోమవారం భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా హఫీజ్ పేట్ డివిజన్ హుడా కాలనీ లో సీనియర్ నాయకులు సత్యనారాయణ, విష్ణు దత్ హఫీజ్ పేట్ గ్రామంలో కంటెస్టేడ్ కార్పొరేటర్ అనూష మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన భారతీయ జనతా పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొని జెండా ఎగురవేసిన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. శ్యామా ప్రసాద్ ముఖర్జీ వేసిన పునాదులపై నిర్మితమై, దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రవచించిన ఏకాత్మ మానవతా వాదానికి కట్టుబడి, పంక్తిలో చివరి వ్యక్తికి తొలి ప్రయోజనం చేకూరాలన్న అంత్యోదయ సిద్ధాంతాన్ని ఆచరిస్తూ, అటల్, అద్వానీ తదితర అగ్రనేతల మార్గదర్శకం లో అమిత్ షా, జేపీ నడ్డా నాయకత్వంలో 14 కోట్ల సభ్యత్వాలు, 10 లక్షల బూత్ లకు గాను 7,60,000 బూత్ కమిటీ లు, 17000 డివిజన్లు కమిటీలు, 950 జిల్లాల కమిటీలు, 33 రాష్ట్రాల అధ్యకులతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరించిందని తెలిపారు. మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో ప్రపంచంలో భరతమాత ను విశ్వ గురువుగా నిలిపే యజ్ఞంలో భాగమైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలకు,అభిమానులకు, మద్దతుదారులకు భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో ప్రతి నాయకుడు,కార్యకర్తలందరూ పాల్గొని దొంగవోట్లు, తప్పులు లేని స్వచ్ఛమైన ఓటరు జాబితా సిద్ధం చేయడంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో వచ్చే సైబరాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరవేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకులు ఇప్పటి నుండే పనిని ప్రారంభించాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ గెలుపు సీఎంసీ ఎన్నికల నుండి ప్రారంభమై రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా గెలిచేందుకు మోదీ నాయకత్వంలో ప్రతి ఒక్కరం మన వంతు కృషి చేయాలన్నారు. డివిజన్ అధ్యక్షులు జితేందర్, రాధాకృష్ణ యాదవ్ ,రమణయ్య ,శ్రీనివాస్ యాదవ్, రాజు, శ్రీశైలం కురుమ, శ్రీధర్ గౌడ్,రంగారెడ్డి, జగన్ గౌడ్ ,రవి, శ్రీనివాస్, మనోజ్ యాదవ్, రాజు, పద్మ,వినయ్, శివ కుమార్ యాదవ్,రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు

**- శుభాకాంక్షలు తెలిపిన కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి.**

**హైదరాబాద్, కూకట్పల్లి ప్రతినిధి అంజిబాబు, ఏప్రిల్ 06 (జన సంఘర్షణ):**



కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం రోజు కండ్లకోయ లోని నిమ్మల కన్వెన్షన్ లో ఏర్పాటుచేసిన జన్మదిన కార్యక్రమంలో కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వారితో పాటు కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టిముక్కల జశ్వంత్ రావు (దేశాలు) పాల్గొని హరివర్ధన్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి వారికి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ యం సి చైర్మన్ పుష్ప రెడ్డి, ఏ బ్లాక్ నాగిరెడ్డి, కెపిహెచ్బి డివిజన్ అధ్యక్షుడు తమ్మినేని ప్రవీణ్ కుమార్,మేకల మైకల్, ఏ యం సి డైరెక్టర్ ఫణీంద్ర కుమార్, బి బ్లాక్ అధ్యక్షరాలు సంధ్య, డివిజన్ మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత గౌడ్, రేష్మ, కొమ్ము బాబురావు, రాజు ముదిరాజ్, శ్రీధర్ చారి, రామకృష్ణారెడ్డి, గిరి నాయుడు, విజయలక్ష్మి, రాజేశ్వరి,స్వాతి రెడ్డి, లక్ష్మి, కోమలి, రూప, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

Printed, published and owned by **Rachamallu Madhavi** Printed at **Kranthi Printing Press**, 42/603/1/1-a, Mj Colony, Street no 5, Mjcolony, Moulali Secundrabad, and Published from h.no: 10-10-117/150, Nayi brahmana colony. Neerugonda Hanuman road, Nagaram Nizamabad (m&d) 503001, Telangana, Editor : **Rachamallu Madhavi**. **RNI Reg No :tel/2024/89323,** Cell 6305026524, Email:janasangarshana@gmail.co